Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం


Follow

పేజీలు 10

ఆదివారం, జూలై 20, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## కరుణానిధి పెద్ద కుమారుడు ముత్తు కన్నుమూత



చెన్నై: తమిళనాడు దివంగత సీఎం కరుణానిధి పెద్ద కుమారుడు, సీఎం స్టాలిన్ సోదరుడు ఎంకే ముత్తు(77) శనివారం కన్నుమూశారు. నటుడు, నేపథ్య గాయకుడు అయిన ముత్తు వయో సంబంధ సమస్యలతో చనిపోయారని కుటుంబసభ్యులు తెలిపారు. సీఎం స్టాలిన్, ఆయన కుమారుడు ఉదయనిధి విషయం తెల్సిన వెంటనే ముత్తు నివాసానికి వెళ్లి నివాళులర్పించారు. మాజీ గవర్నర్ తమిళిసై సహా పలువురు నేతలు నివాళులర్పించిన వారిలో ఉన్నారు. శనివారం సాయంత్రం బీసెంట్ నగర్‌లోని విద్యుత్ శ్మశానవాటికలో అంత్యక్రియలు పూర్తి చేశారు.



## సమగ్ర సర్వే

# మెగా హెల్త్ చెకప్‌లాంటిది

**అది కేవలం సమాచార నివేదిక కాదు.. సామాజిక న్యాయానికి అదే కీలకం**

**సర్వేపై నియమించిన నిపుణుల కమిటీ భేటీలో సీఎం రేవంత్**

**కుల సర్వేపై సీఎంకు కమిటీ నివేదిక.. దీనిపై కేబినెట్‌లో చర్చించి చర్యలు తీసుకుంటామన్న సీఎం**

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే.. కేవలం సమాచార నివేదిక కాదని, రాష్ట్రానికి మెగా హెల్త్ చెకప్ లాంటి దని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ సర్వే నివేదికపై అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వతంత్ర నిపుణుల కమిటీ చైర్మన్ జస్టిస్ సుదర్శన్‌రెడ్డి, వైస్ చైర్మన్ ప్రొఫెసర్ కంచె ఐలయ్య, సభ్యులు ప్రొఫెసర్ శాంతాసిన్హా, ప్రొఫెసర్ హిమాన్షు, డా.సుఖ్‌దేవ్ తొరాట్, నిఖిల్ డే, ప్రొఫెసర్ భాంగ్య భూక్య, ప్రొఫెసర్ పురుషోత్తంరెడ్డి, ప్రొఫెసర్ జీన్‌డ్రెజ్, ప్రొఫెసర్ థామస్ పికెట్టి, ప్రవీణ్ చక్రవర్తి, కార్యదర్శి అనుదీప్ దురిశెట్టితో సీఎం శనివారం సమావేశమయ్యారు. కమిటీ తన అధ్యయన నివేదికను సీఎం సమర్పించింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో సమగ్ర సర్వేను విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. సమగ్ర సర్వేపై చేపట్టిన అధ్యయన నివేదిక రాష్ట్రంలో బలహీన వర్గాల అభ్యున్నతికి, సామాజిక న్యాయాన్ని అమలు చేసేందుకు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. రాష్ట్రంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య వ్యత్యాసాలు, ఇందుకుగల కారణాలపై నిపుణుల కమిటీ అధ్యయనం చేయాలని కోరారు. అర్హులందరికీ

(మిగతా 2వ పేజీలో)

# రాష్ట్రంలో భారీగా రైల్వే సేవల విస్తరణ

**కాచిగూడ-జోద్‌పూర్ రైలు సర్వీసును ప్రారంభిస్తున్న అశ్వినీ వైష్ణవ్, కిషన్‌రెడ్డి, రాంచందర్‌రావు**

**కాచిగూడ-జోద్‌పూర్ రైలు ప్రారంభోత్సవంలో రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్**



హైదరాబాద్ : తెలంగాణలో రైల్వే మౌలిక వసతులను భారీగా విస్తరించినట్లు రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. దశలవారీగా రైల్వే నెట్‌వర్క్ పెంచినట్లు చెప్పారు. కాచిగూడ-జ్యోద్‌పూర్ డెయిలీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసును శనివారం కాచిగూడ స్టేషన్‌లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌తోపాటు తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న రాజస్తాన్ ప్రజల చిరకాల కోరిక నెరవేరిందని అన్నారు. హైదరాబాద్ నుంచి భోపాల్ మీదుగా జోద్‌పూర్‌కు ప్రతిరోజూ రైలు రాకపోకలు

(మిగతా 2వ పేజీలో)



## అంత నిస్సహాయ స్థితిలో ఏం లేను..

**ఈటల 'కోవర్టు' వ్యాఖ్యల కలకలం**

మేడ్చల్-మల్కాజ్‌గిరి: హుజురాబాద్ కార్యకర్తలను ఉద్దేశించి బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కార్యకర్తల ఆవేదన తనకు అర్థం అయ్యిందని.. వాళ్ల రాజకీయ అవసరాలు తీర్చలేనంత నిస్సహాయ స్థితిలో తాను లేనని అన్నారాయన. శనివారం శామీర్‌పేట నివాసంలో ఆయన హుజురాబాద్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. నాకు స్ట్రెయిట్ ఫైట్ తప్పా.. స్ట్రీట్ ఫైట్ రాదు. మీదికి ఒక మాట.. లోపల ఒక మాట మాట్లాడటం రాదు. బాజాప్తా మాట్లాడతా.. బేజాప్తా మాట్లాడటం రాదు. హుజురాబాద్ చైతన్యానికి మారుపేరు. మనకు మనంగా భీఆర్ఎస్ నుంచి బయటకు రాలేదు. 2021లో ఆ పార్టీ నుంచి నరకం అనుభవించా. రాజకీయాల్లో అవమానాలు, అవహేళనలు ఉంటాయి.. అవి తట్టుకుందాం. ప్రజలు ఎప్పుడూ మోసం చేయరు. అయితే హుజురాబాద్‌లో ఓడిపోతా అని ఊహించలేదు. శత్రువుతో నేరుగా కోట్లాడతా. కడుపులో కత్తులు పెట్టుకొని కౌగిలించుకోవడం నాకు రాదు. నా చరిత్ర ఏంటో ప్రజలకు తెలుసు. ధీరుడు వెనుదిరగడు.. ఎంత వరకు ఓపిక పట్టాలో తెలుసు. పదవులే పరవధిగా భావించే వాడిని కాదు. ఏ పార్టీలో పనిచేస్తే ఆ పార్టీకి అంకితభావంతో ఉంటా. నా అనుభవం వాడుకుంటే పార్టీకి ఉపయోగపడుతుంది. కాలం చాలా గొప్పది. హుజురాబాద్‌లో గత 20 ఏళ్లుగా ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిపోలేదు. హుజురాబాద్‌లో 2019 లోకసభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 53 వేల మెజార్టీ వచ్చింది. వ్యక్తులు ఎదకుండా ఏ పార్టీ బలపడలేదు. కార్యకర్తల ఆవేదన అర్థం అయ్యింది. వాళ్ల రాజకీయా అవసరాలు తీర్చలేనంత నిస్సహాయంగా లేను. కొందరు సోషల్ మీడియాలో కుట్రలు చేస్తున్నారు. అబద్ధపు పునాదులపై

(మిగతా 2వ పేజీలో)

## రాష్ట్ర హైకోర్టు సిజెగా జస్టిస్ ఎకె. సింగ్ ప్రమాణ స్వీకారం



రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ ప్రమాణ స్వీకారం చేశారు. సుప్రీం కోర్టు కోలిజియం నియామకంతో త్రిపుర ప్రధాన న్యాయమూర్తిగా విధులు నిర్వహిస్తున్న జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ రాష్ట్ర హైకోర్టుకు బదిలీ అయ్యారు. ఈ క్రమంలో శనివారం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆయనతో రాజ్‌భవన్‌లో 12.30 గంటలకు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. సిఎంతో పాటు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డి, డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, డిజిపి జితేందర్,హైకోర్టు న్యాయమూర్తులు, పలువురు మంత్రులు, ప్రభుత్వ సలహాదారు హాజరయ్యారు. న్యాయవాద కుటుంబంలో మూడో తరానికి చెందిన జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ 1965 జూలై 7వ తేదీన డాక్టర్ రాంగోపాల్ సింగ్, డాక్టర్ శ్రద్ధ సింగ్ దంపతులకు

(మిగతా 2వ పేజీలో)



## మెట్రో రెండో దశపై కేంద్రం నిర్లక్ష్యం

**డీపీఆర్‌లు ఇచ్చి 9 నెలలైనా ఆమోదించలేదు**

**ఈ ప్రాజెక్టు కోసం కలిసికట్టుగా పోరాడుదాం**

**రాష్ట్రంలోని ఎంపీల సమావేశంలో భట్టి, కోమటిరెడ్డి**

**ఆదాయం ఎలా పంచుకుంటారని బీజేపీ ఎంపీల ప్రశ్న**

హైదరాబాద్: హైదరాబాద్ మెట్రో రెండో దశ ప్రాజెక్టుపై 9 నెలల క్రితమే కేంద్రానికి డీపీఆర్‌లు అందజేసినప్పటికీ ఇప్పటివరకు ఆమోదించకపోవడం అన్యాయమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. వచ్చే పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో పార్టీలకు అతీతంగా ఈ ప్రాజెక్టు కోసం కేంద్రంపై ఒత్తిడి తేవాలని పిలుపునిచ్చారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాల నేపథ్యంలో మెట్రో రైల్ ప్రాజెక్టు విషయంలో

(మిగతా 2వ పేజీలో)

# సాగర్‌లోకి కృష్ణమ్మ పరవళ్లు

**242.72 టీఎంసీలకు చేరిన నిల్వలు**

**మూడు, నాలుగు రోజుల్లో గేట్లుఎత్తే అవకాశం**

**శ్రీశైలంకు మళ్లీ పెరిగిన వరద ఉధృతి**

**ఆల్మట్టి, నారాయణపూర్ డ్యామ్‌ల నుంచి లక్ష క్యూసెక్కులు దిగువకు విడుదల**



హైదరాబాద్: నాగార్జున సాగర్ లోకి కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. శనివారం మధ్యాహ్నం 12 గంట లకు నాగార్జునసాగర్‌లోకి 67,800 క్యూసెక్కులు చేరడంతో నీటి నిల్వ 564.4 అడుగుల్లో 242.72 టీఎంసీలకు చేరుకుంది. సాగర్ నిండాలంటే ఇంకా 69 టీఎంసీలు అవసరం. ఎగువన ఉన్న జలాశయాల నుంచి భారీగా వరద విడుదల చేస్తున్న నేపథ్యంలో మరో

(మిగతా 2వ పేజీలో)



## పదేళ్లు సీఎంననడం అభ్యంతరకరం

## మరో 2 రోజులు భారీ వర్షాలు

**గ్రేటర్ సమీప జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్**

**కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి: వాతావరణ శాఖ**



# సమగ్ర సర్వే మెగా హెల్త్ చెకప్‌లాంటిది

సంక్షేమ పథకాలు అందేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. నిపుణుల కమిటీ నివేదికలోని అంశాలపై కేబినెట్ సమావేశంలో చర్చించి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**దేశ దిశను మార్చనున్న సమగ్ర సర్వే..**

సమగ్ర సర్వే, దానిపై నిపుణుల కమిటీ అధ్యయన నివేదిక దేశ దిశను మారుస్తాయని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సమగ్ర సర్వేపై వివాద రహితులైన వివిధ రంగాల మేధావులతో కమిటీ వేయటం చరిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. ఇలాంటి సర్వే దేశంలో ఇప్పటివరకు ఎక్కడా జరగలేదని తెలిపారు. బిహార్‌లో సర్వే చేసినప్పటికీ న్యాయస్థానాల్లో దానికి బ్రేకులు పడ్డాయని గుర్తుచేశారు. సర్వే నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెడితే లోపం ఉందని ఎవరూ చెప్పలేదని తెలిపారు. సీఎంగా, స్వతంత్ర నిపుణుల కమిటీ చైర్మన్‌గా, కుల గణన కమిటీ చైర్మన్‌గా రెడ్లు ఉన్నప్పటికీ ఎలాంటి భేదాలు లేకుండా అణగారిన వర్గాలకు ప్రయోజనం చేకూర్చాలన్న బాధ్యతతో పని చేయడంతో సర్వే విజయవంతమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సాంఘిక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్, గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఏ.శరత్ తదితరులు పాల్గొన్నారు.

**రెండు భాగాలుగా నివేదిక**

సమగ్ర సర్వేను దాదాపు నాలుగు నెలల పాటు స్వతంత్ర కమిటీ అధ్యయనం చేసింది.



సమగ్ర సర్వే ఫలితాల ఆధారంగా రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ వర్గాల ప్రజల స్థితిగతులు.. విద్య, భూమి, సంక్షేమం, ఉపాధి రంగాల్లో ఎవరెవరి పరిస్థితి ఎలా ఉందనే అంశాలను భిన్న కోణాల్లో పరిశీలించింది. రాష్ట్రంలో 242 కులాల వెనుకబాటుతనాన్ని విశ్లేషణ చేసింది. కంపోజిట్ బ్యాక్‌వర్డ్‌నెస్ ఇండెక్స్‌ను తయారు చేసి కులాలకు గ్రేడింగ్/ర్యాంకు ఇచ్చింది. ఈ నివేదిక 320 పెజీల్లో ఉండగా... దీన్ని రెండు భాగాలుగా ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదికను పూర్తిగా పరిశీలించిన తర్వాత ప్రజలకు అనువైన విధంగా సమాచారాన్ని పబ్లిక్ డొమైన్‌లో అందుబాటులో ఉంచాలని కమిటీ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ ద్వారా సూచించారు.



# రాష్ట్ర హైకోర్టు సిజెగా జస్టిస్ ఎకె. సింగ్ ప్రమాణ స్వీకారం

జన్మించారు. ఆయన ముత్తాత(తల్లి కుటుబానికి చెందిన) జస్టిస్ బిపి సిన్హా సుప్రీంకోర్టు 6వ ప్రధాన న్యాయమూర్తిగా పని చేశారు. తాత జస్టిస్ శంభూప్రసాద్ సింగ్ పాట్నా హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించారు. మేనమామలు జస్టిస్ బి. విశ్వేశ్వరప్రసాద్ సింగ్ 2001 నుంచి 2007 మధ్య, జస్టిస్ శివకీర్తి సింగ్ 2013 నుంచి 2016 మధ్య సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా పని చేశారు. జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి బిఎ ఆన్సర్, ఎల్‌ఎల్‌బిలో పట్టా పొందారు. 1990లో బార్ కౌన్సిలలో నమోదు చేసుకుని, 1990 నుంచి 2000 వరకు పాట్నా హైకోర్టులో న్యాయవాదిగా పనిచేశారు. 2001లో జార?ండ్ హైకోర్టులో న్యాయవాద వృతి కొనసాగించారు. 2012 జనవరి 24న జార?ండ్ హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2014 జనవరి 16న శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2022 డిసెంబర్ 20 నుంచి 2023 ఫిబ్రవరి 19 వరకు జార?ండ్ హైకోర్టులో తాత్కలిక ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించారు. 2023 ఏప్రిల్ 17వ తేదీన పదోన్నతిపై త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ ఆయ్యారు. తాజాగా ఆయన తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు.



# నీ అంతు చూస్తాం..

## ఎంపీ రఘునందన్‌రావుకు మళ్లీ బెదిరింపు కాల్

హైదరాబాద్: బీజేపీ ఎంపీ రఘునందన్‌రావుకు మరోసారి బెదిరింపు కాల్ వచ్చింది. మావోయిస్టుల పేరుతో బెదిరింపు కాల్ చేసిన ఆగంతకులు అంతు చూస్తామంటూ బెదిరించారు. ఇప్పటికే రఘునందరావుకు రెండుసార్లు బెదిరింపు కాల్స్ వచ్చిన సంగతి తెలిసిందే. మావోయిస్టుల పేరుతో 7297965748 నంబర్‌తో ఫోన్ కాల్ వచ్చింది. 'మరి కాసేపట్లో నిన్ను లేపేస్తాం. ఆపరేషన్ కగార్ ఆపండి. లేదంటే నీ ప్రాణాలు తీస్తాం. ఇప్పటికే మా టీంలు హైదరాబాద్‌లో ఉన్నాయి. దమ్ముంటే కాపాడుకో' అంటూ గతంలో కూడా అగంతకులు రెండు నెంబర్ల నుంచి రఘునందన్ బెదిరింపులకు దిగిన సంగతి తెలిసిందే. కాగా, ఈ రోజు సాయంత్రం లోగా నిన్ను చంపుతామంటూ.. మావోయిస్టు పేరుతో మధ్యప్రదేశ్ నుంచి మరో ఫోన్ కాల్ మరో ఫోన్ కాల్ వచ్చింది.. గత నెలలో రోజుల వ్యవధిలో రెండుసార్లు ఫోన్ కాల్స్ వచ్చాయి. తాజాగా మూడో సారి బెదిరింపు కాల్ వచ్చింది.

# ఎస్‌ఎల్‌బిసి పనులు త్వరలో ప్రారంభం



హైదరాబాద్: ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఎస్‌ఎల్‌బిసి పునరుద్ధరణ చ ర్యలు చేపట్టనున్నట్లు మంత్రి ఉత్తమ్ వెల్లడించారు. సుమారు పది కిలో మీటర్ల దూరం సొ రంగమార్గం పనులు పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. రాష్ట్రానికి జీవనాడిగా మారనున్న ఎస్-ఎల్‌బిసి పనుల పూర్తికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. జాతీయ భౌగోళిక పరిశోధనా సంస్థ (ఎన్.జి.ఆర్.ఐ)తో పాటు భా రత భూగర్భ సర్వే సంస్థ(జీ.ఎస్.ఐ)ల సహకారంతో పనులు త్వరలో చేపట్టనున్నట్లు తెలిపా రు. సొరంగం పనులలో అనుభవం ఉన్న మాజీ ఇంజినీర్ ఇన్ చీఫ్ జనరల్ హర్బల్ సింగ్‌ను నీటిపారుదల శాఖకు గౌరవ సలహాదారుగా ని యమిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. వానకా లం పంటలకు సమృద్ధిగా నీటిని అందించేందు కు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం సచివాలయంలో నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చాక అటు వానాకాలం ఇటు యాసంగి పంటలకు ప్రణాళికా బద్దంగా సాగునీటిని అందించి అద్భుతమైన ఫలితాలు సాదించామని, వ్యవసాయశాఖ, నీటిపారుదల శాఖాధికారులు సమన్వయంతో పనిచేయడం వల్లే రాష్ట్రంలో 281 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాధించి దేశంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. ప్రస్తుత వానాకాలం పంటలకు నీటి విడుదలపై రూట్ మ్యాప్ రూపొందించుకుని తక్షణమే అమలు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సాగునీటి విడుదల విషయంలో ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకుండా, చివరి ఆయకట్టు వరకు నీరు అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిస్తే ఎదురయ్యే పరిణామాలపై ముందస్తు బందోబస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. ప్రధాన అనకట్టలతో పాటు జలాశయాలు, కాలువలను అధికారులు క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు వీలుగా అధికారులు సన్నద్ధం కావాలన్నారు. వర్షా కాలంలో సంభవించే భారీ వర్షాలకు గండ్లు పడకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలని సూచించారు. విపత్తులు సంభవిస్తే తక్షణమే నష్టానివారణ చర్యలకు అధికారులు అప్రమత్తంగా ఉండి పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టాలని కోరారు.

# రాష్ట్రంలో భారీగా రైల్వే సేవల విస్తరణ

సాగిస్తుందని చెప్పారు. ఈ రైలును అహ్మదాబాద్ మీదుగా నడపాలని డిమాండ్లు వస్తున్నాయని, కానీ అహ్మదాబాద్‌లో కొన్ని నిర్మాణ పనుల వల్ల ప్రస్తుతం ఆ మార్గంలో నడపడం సాధ్యం కాదని తెలిపారు. మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైల్వేస్టేషన్లను ఆధునిక హంగులతో పునరాభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. రూ.720 కోట్లతో చేపట్టిన సికింద్రాబాద్ స్టేషన్ పునర్నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయని అన్నారు. రైల్వేస్టేషన్లలో ఉచిత వైఫై సహా సకల సదుపాయాలు కల్పిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ శ్రీవాస్తవ తదితరులు పాల్గొన్నారు.

**శంకర్‌పల్లి టు కాజీపేట రైలు ప్రయాణం**

శంకర్‌పల్లి: సంగారెడ్డి జిల్లాలోని ఐఐటీ హైదరాబాద్ స్నాతకోత్సవానికి శనివారం వచ్చిన కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్.. అక్కడ నుంచి కాజీపేటకు వెళ్లేందుకు రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి రైల్వే స్టేషన్‌కు వచ్చారు. అక్కడి నుంచి రైలులో కాజీపేటకు ప్రయాణించారు. ఆయనతో పాటు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు తదితరులు ఉన్నారు.



# సాగర్‌లోకి కృష్ణమ్మ పరవళ్లు

మూడు నాలుగు రోజుల్లో నాగార్జునసాగర్ నిండుతుందని అధికారవర్గాలు అంచనా వేస్తున్నాయి. జూరాల, సుంకేశుల బ్యారేజ్‌ల నుంచి శ్రీశైలం ప్రాజెక్టులోకి 1,56,327 క్యూసెక్కులు చేరుతుండగా.. విద్యుదుత్పత్తి ద్వారా ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు 68 వేల క్యూసెక్కులను దిగువన సాగర్‌కు విడుదల చేస్తున్నాయి. శ్రీశైలం నుంచి పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ ద్వారా 20వేల క్యూసెక్కులు, హంద్రీ నీవా కోసం 1,013 క్యూసెక్కులను ఏపీ తీసుకుంటుండగా, కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా 1,600 క్యూసెక్కులను తెలంగాణ తీసుకుంటోంది. మహారాష్ట్ర, కర్ణాటకల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కృష్ణా ప్రధాన పాయతోపాటు మలప్రభ, ఘటప్రభలు వరదెత్తుతున్నాయి. దాంతో ఆల్మట్టి, నారాయణపూర్ డ్యామ్‌లలోకి వరద ఉధృతి పెరిగింది. ఆల్మట్టి డ్యామ్‌లోకి 94వేల క్యూసెక్కులు చేరుతుండగా.. 90 వేల క్యూసెక్కులను దిగువకు వదిలేస్తున్నారు. నారాయణపూర్ డ్యామ్‌లోకి 1.15 లక్షల క్యూసెక్కులు చేరుతుండగా.. 1.01 లక్షల క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. జూరాల ప్రాజెక్టులోకి 1.15 లక్షల క్యూసెక్కులు చేరుతుండగా.. 1.22 లక్షల క్యూసెక్కులను దిగు వకు వదిలేస్తున్నారు. తుంగభద్ర డ్యామ్‌కి వస్తున్న 39,339 క్యూసెక్కుల వరదను వచ్చిందొచ్చినట్టుగా దిగువన శ్రీశైలంకు విడుదల చేస్తున్నారు.



# మెట్రో రెండో దశపై కేంద్రం నిర్లక్ష్యం

ఎదురవుతున్న సవాళ్లపై శనివారం పార్క్‌హయత్ హోటల్‌లో ప్రభుత్వం వివిధ పార్టీల ఎంపీలతో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, కిరణ్ కుమార్‌రెడ్డి, రఘువీర్‌రెడ్డి, రఘురామిరెడ్డి, పోరిక బలరాం నాయక్, అనిల్ కుమార్ యాదవ్, సురేష్ షెట్కార్, బీజేపీ ఎంపీలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రఘునందన్ రావు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. సమావేశంలో హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి మెట్రో రెండో దశపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ, అన్ని పార్టీల ఎంపీలు సహకరిస్తేనే మెట్రో రెండో దశను సాధించుకోగలమని చెప్పారు. తెలంగాణ కంటే చిన్న రాష్ట్రాల్లో మెట్రో నిర్మాణానికి అనుమతులు ఇచ్చారని, మన రాష్ట్రంపై మాత్రం కేంద్రం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆవేదన వ్యక్తంచేశారు. పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) పద్ధతిలో మెట్రో మొదటి దశ నిర్మాణం చేపట్టిన ఎల్‌అండ్‌టీ సంస్థతో కలిసి రెండో దశపై ఎలా ముందుకెళ్తారని బీజేపీ ఎంపీలు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 'రెండోదశ పూర్తయితే ప్రయాణికుల సంఖ్య బాగా పెరిగి ఎల్‌అండ్‌టీకి కూడా ఆదాయం లభిస్తుంది. ప్రయాణికుల నుంచి టికెట్ల ద్వారా వచ్చే ఆదాయాన్ని ఎల్‌అండ్‌టీతో కలిసి ఎలా పంచుకుంటారు? విద్యుత్ భారం, నిర్వహణ ఖర్చులపై కూడా స్పష్టత రావాల్సి ఉంది'అని పేర్కొన్నారు. ఎంపీలు లేవనెత్తిన సందేహాలపై ఎన్వీఎస్ రెడ్డి వివరణ ఇచ్చారు. సమావేశం అనంతరం కాంగ్రెస్ ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. హైదరాబాద్ మహా నగరాన్ని రాజకీయాలకతీతంగా తీర్చిదిద్దుకుందామని పిలుపునిచ్చారు. ట్రిపుల్ ఆర్ పూర్తయిన తర్వాత హైదరాబాద్ లోపలి వైపున రవాణా వ్యవస్థను ఎంత అభివృద్ధి చేసుకుంటే ప్రపంచ స్థాయి నగరాలతో హైదరాబాద్ అంతగా పోటీ పడుతుందని అభిప్రాయపడ్డారు.



# మరో రెండు రోజులు భారీ వర్షాలు

హైదరాబాద్: సుదీర్ఘ విరామం తర్వాత రాష్ట్రంలో రెండు రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. మరో రెండు రోజులపాటు ఇలాగే వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. శనివారం గ్రేటర్ హైదరాబాద్ సమీప జిల్లాల్లో జోరు వాన నమోదైంది. హైదరాబాద్, జనగామ, మహబూబ్‌నగర్, మెదక్, మేడ్చల్ మల్కాజిగిరి, నల్లగొండ, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, అదిలాబాద్ జిల్లాల్లో మరో రెండు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని జిల్లాల కలెక్టర్లకు సూచించింది. నైరుతి రుతుపవనాల సీజన్ ప్రారంభం నుంచి వర్షాలు అంతంత మాత్రంగానే కురిశాయి. గత మూడు వారాలుగా వర్షాల జాడలేకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా లోటు వర్షపాతం నమోదైంది. ఈ సీజన్‌లో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 26.23 సెంటీమీటర్ల సగటు వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా.. 20.43 సెంటీమీటర్లు మాత్రమే కురిసింది.

# అంత నిస్సహాయ స్థితిలో ఏం లేను..

బతుకుతున్నారు. కడుపులో కత్తులు పెట్టుకుని కుట్రలు చేస్తున్నారు. వీధి పోరాటాలు మనకు అవసరం లేదు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నా అడుగు పడని పల్లె లేదు. నియోజకవర్గంలోని ప్రతి మండల కేంద్రంలో ఆఫీస్ ఉంటుంది. నేను రాకముందు బీజేపీకి హుజురాబాద్‌లో కేడరే లేదు. నేను వచ్చాకే కరీంనగర్‌లో బీజేపీకి 50వేల మెజారిటీ. హుజురాబాద్ స్థానిక సంస్థల ఎన్నికలో మనవాళ్లే ఉంటారు. కురుస స్వభావులను చూసి నవ్వాలో, ఏడవాలో తెలియడం లేదు. కొత్త, పాత వాళ్ళు అనే భావన లేదు. ఉన్నదాంట్లో గుర్తించి మనకి పదవులు వస్తాయి. ఎవరి దయాదక్షిణ్యాలు మనకు అవసరం లేదు. కోవర్టులు రాజకీయాల్లోనే కాదు అన్నింట్లో ఉంటారు. వారి గురించి బాధపడకండి..

**హుజురాబాద్ వస్తా..** మీ వెంటే ఉంటా.. మిమ్మల్ని గెలిపించుకుంటా. ఇక నుంచి పదిరోజులకు ఒకసారి హుజురాబాద్ వస్తా. కార్యకర్తలు మరుగుజ్జులు కాదు.. కుంగిపోవద్దు. రోశయ్య ,కిరణ్ కుమార్ రెడ్డి, కేసీఆర్ లాంటి వాళ్ళతోనే కొట్లాడిన. సముద్రంలో తుపాను వచ్చే ముందు సైలెంట్‌గా ఉంటుంది. నాలాంటి వాళ్ళు మాట్లాడితే సమాజం రియాక్ట్ అవుతుంది. నేను ప్రజల నుంచి వచ్చిన వాడ్ని. ప్రజలే నాకు న్యాయ నిర్ణేతలు" అని ఈటల వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఈ కామెంట్లపై బీజేపీ శ్రేణుల్లో జోరుగా చర్చ నడుస్తోంది.

# పదేళ్లు సీఎంననడం అభ్యంతరకరం



నల్లగొండ: మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డిపై మరోమారు విరుచుకు పడ్డారు. మరో పదేళ్ల పాటు తానే సీఎంనని రేవంత్ రెడ్డి ప్రకటించడంపై రాజగోపాల్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేస్తూ శనివారం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. 'రాబోయే పదేళ్లు నేనే ముఖ్యమంత్రి అని రేవంత్ రెడ్డి ప్రకటించుకోవడం కాంగ్రెస్ పార్టీ విధానాలకు వ్యతిరేకం. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్‌లో అధిష్టానం ఆదేశాల మేరకు ప్రజాస్వామ్య బద్ధంగా ముఖ్యమంత్రి ఎన్నిక ఉంటుంది. తెలంగాణ కాంగ్రెస్‌ను వ్యక్తిగత సామ్రాజ్యంగా మార్చుకునే ప్రయత్నాలను నిఖార్సయిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సహించరు'.. అని రాజగోపాల్‌రెడ్డి ఆ పోస్టులో పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీలో కలకలం సృష్టించాయి.

# మోదీ కానుకగా పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులందరికీ సైకిళ్లు అందిస్తున్న కేంద్రమంత్రి బండి సంజయ్

**జమ్మికుంట ప్రభుత్వ పాఠశాలలో సైకిళ్ల పంపిణీ చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మండల విద్యాశాఖాధికారి హేమలత**



జమ్మికుంట జూలై 19 (వాయిస్ టుడే): కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుకునే విద్యార్థినీ, విద్యార్థులందరికీ మోడీ కానుకగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదినోత్సవం సందర్భంగా సైకిళ్ల పంపణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఆ ప్రోగ్రాం లో భాగంగానే జమ్మికుంట విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్లను శనివారం రోజున అందించడం జరిగిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. జమ్మికుంటలో నీ ప్రభుత్వ పాఠశాల 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు శనివారం రోజున సైకిళ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి ముందుగా విద్యార్థిని విద్యార్థులకు సైకిల్లను పంపిణీ చేసి మాట్లాడారు. ప్రధానమంత్రి "నరేంద్రమోదీ కానుక" పేరుతో కేంద్ర మంత్రి బండి సంజయ్ స్వయంగా వివిధ సంస్థల నుండి సేకరించిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్సార్) నిధులతో ఈ సైకిళ్లను కొనుగోలు చేసి పేద విద్యార్థులకు పంపిణీ చేస్తున్నారని తెలిపారు.. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో దాదాపు 20 వేల సైకిలను కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ విద్యార్థినీ విద్యార్థులకు అందజేసే మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మొత్తం 20 వేల సైకిళ్లను దశలవారీగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే విద్యార్థినీ విద్యార్థులు పేద కుటుంబం నుండి వచ్చిన వాళ్లే అధిక శాతం ఉంటారని , ఆ పిల్లలు తమ ఇంటి నుండి స్కూల్ దాకా వెళ్లడానికి తగిన రవాణా సౌకర్యాల్లేక, ఆటోలు, బస్సులు వెళ్లే స్తోమత లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విద్యార్థుల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పదవతరగతి బాలబాలికలకు రవాణా ఇబ్బంది ఉండకూడదనే సదుద్దేశంతో బండి సంజయ్ కుమార్ ప్రధాని మోదీ కానుకగా సైకిళ్లను పంపిణీ చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలికల హైస్కూల్ హెడ్ మాస్టర్ దామెర సుధాకర్, బాయ్స్ హైస్కూల్ హెడ్ మాస్టర్ సదానందం మరియు టీచర్స్, బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జీడి మల్లేష్, కోరే రవిందర్, జడల శ్రీనివాస్, పల్లపు రవి, బుచ్చు శివకుమార్, కొండ్లె నగేష్, యాంసాని సమ్మయ్య, స్వరూప, నిరుపరాణి, కనుమల్ల లక్ష్మి, దొంతరవేన రమేష్ యాదవ్, బూరుగుపల్లి రాము, రాచపల్లి ప్రశాంత్, శ్రీవర్తి అఖిల్, పొనగంటి రవి, కురిమిల్ల అశోక్, ఎనమండ్ల రామస్వామి, ఆకుల పోచయ్య, బోనగిరి ప్రణీత్, సిరియాల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## చొక్కా రావు విగ్రహానికి నివాళులు అర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు నేతలు

కరీంనగర్, జూలై 19(వాయిస్ టుడే): మాజీ మంత్రి చొక్కారావు జయంతి సందర్భంగా నగరంలోని వన్ టౌన్ కూడలి వద్ద గల చొక్కా రావు విగ్రహం వద్ద అర్బన్ బ్యాంకు చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరై మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, పిసిసి కార్యదర్శి వైద్యులు అంజన్ కుమార్, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్ తదితరులతో కలిసి చొక్కా రావు విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారితో ఉన్న స్మృతులను గుర్తుకు చేసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయాల్లో చొక్కారావు చిరస్మరణీయం.జిల్లా పరిషత్ చైర్మన్ గా రాజకీయాల్లో ఆదర్శంగా తీసుకోవాల్సిన నేత.నీతికి నిజాయితీకి మారుపేరుగా చొక్కరావు జిల్లా రాజకీయాల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి. చొక్కా రావు1957 ప్రాంతంలో రవాణా శాఖ మంత్రిగా పనిచేశారు, నేను వారి శిష్యుడిగా రాజకీయాల్లో ఇప్పుడు రవాణా శాఖ మంత్రి గా వ్యవహరిస్తున్నాను.ఎల్ఎండిలో ఉన్న రవాణా శాఖ కార్యాలయంలో ఉన్న ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ కి వారి పేరు పెట్టుకోవడం జరిగింది.రాజకీయాల్లో ఒక నితిబద్ధత కలిగిన చొక్కారావు దగ్గర రాజకీయం నేర్చుకోవడం గర్వంగా భావిస్తున్నాం. ఈనాటి యువత చొక్కా రావు లాంటి రాజకీయ నాయకుల చరిత్ర తెలుసుకొని ప్రజా సమస్యల పై ఏవిధంగా లీనమై నాయకులుగా ఎదగాలో వారి జీవిత చరిత్ర చూస్తే అర్థం అవుతుంది.రాజకీయాలు ఆర్భాటానికి పరిమితమైన పరిస్థితి ఉంది.త్వరగా ఉన్నత పదవులకు వెళ్లాలని రాజకీయాలు జరుగుతున్నాయి.కానీ దీర్ఘకాలిక రాజకీయాలు చేయాలంటే చొక్కా రావును చూసి నేర్చుకోవాలి. నేటి యువత కు వారి ఆశీర్వాదం వారి ఆలోచన విధానం ఉండాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి



వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి శ్రీమతి కర్ర సత్య ప్రసన్నా రెడ్డి మహమ్మద్ తాజుద్దీన్, పులి ఆంజనేయులు గౌడ్ శ్రావణ్ నాయక్ బోనాల శ్రీనివాస్,అహ్మద్ అలీ వంగల విద్యాసాగర్ నాగుల సతీష్ చాడగొండ బుచ్చిరెడ్డి, కంకణాల అనిల్ కుమార్, ఒక్క భాస్కర్,ఆకారపు భాస్కర్ రెడ్డి, కర్ర రాజశేఖర్, సాయిని తిరుపతి, జాఫర్ నిహాల్, మాదాసు శ్రీనివాస్, బొమ్మరాది సాయి కృష్ణ, మల్లికార్జున రాజేందర్, పడిశెట్టి భూమయ్య, గంగుల దిలీప్, దీకొండ శేఖర్, పిట్టల శ్రీను, గంట కళ్యాణి శ్రీనివాస్, మెండి మార్షల్, ఆకుల నరసయ్య, మూల జయపాల్ పాల్గొన్నారు.

## ప్రజల ప్రయోజనాల కోసం కాదు కమిషన్ల కోసమే ప్రాజెక్టులు కట్టిన కేసీఆర్

**కాళేశ్వరం అవినీతిపరులు త్వరలో తీహార్ జైలుకే**

**టిపిసిసి ప్రధాన కార్యదర్శి గజ్జల కాంతం**




కరీంనగర్, జూలై 19(వాయిస్ టుడే): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమితులై మొదటిసారి జిల్లా కేంద్రానికి విచ్చేసిన కాంగ్రెస్ గజ్జల కాంతంకు జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు,ఎన్టీఆర్ విగ్రహం వద్ద గజ్జల కాంతంను సాదరంగా ఆహ్వానిస్తూ శాలువాలతో సత్కరించారు.అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి డిసిసి కార్యాలయం వరకు ర్యాలీగా చేరుకున్న గజ్జల కాంతం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజాభిమానాలు పొందుతూ ప్రజల్లో విశ్వాసం పెంచుకుంటోందని, రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు సిద్ధంగా ఉందని రాష్ట్ర పీసీసీ నూతన ప్రధాన కార్యదర్శి గజ్జెల కాంతం అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది పార్టీ కాంగ్రెస్ అని గుర్తుచేశారు.దళితుల వర్గీకరణ చేసి చరిత్ర సృష్టించడమే కాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు చేస్తున్న కృషిని యావత్ తెలంగాణ ప్రజానీకం అభినందించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు సామాజిక న్యాయం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుందని తెలిపారు. దశాబ్ద కాలంగా ప్రజలు ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డులు రాష్ట్రవ్యాప్తంగా మంజూరు చేస్తోందని, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డుల మాటే లేదని ఆరోపించారు. రైతులకు రైతు భరోసా,రెండు లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు,500 కి గ్యాస్ సిలిండర్, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్తు ఇలాంటి ప్రజా ప్రయోజన సంక్షేమ పథకాలపై ఇచ్చిన వాగ్దానాలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చింది. కేవలం 18 నెలల పాలనలోనే ప్రజల గుండెల్లో స్థానం సంపాదించిందన్నారు.కెసిఆర్ ప్రభుత్వం పదేళ్లలో ప్రజలను దోచుకుంది తప్ప, ఒక్క హామీ నెరవేర్చలేదని ఆరోపించారు.

ప్రజల కోసం కాకుండా కమిషన్ల కోసమే ప్రాజెక్టులు నిర్మించారని కాళేశ్వరం ప్రాజెక్టు కమిషన్ల కోసమే నిర్మించబడింది. అందులో రూ.80 వేల కోట్లు దోచుకున్న వారు త్వరలోనే జైలుకు వెళ్లడం ఖాయమని, విద్యుత్ విభాగంలో రూ.50 వేల కోట్ల మేర కుంభకోణాలు జరిగాయని ఆరోపణలు చేశారు. దళితుని సీఎంగా చేస్తానని చెప్పిన కేసీఆర్, మూడెకరాల భూమి పంపిణీ వాగ్దానంతో ఎన్నోసార్లు దళితులను మోసం చేశాడు. యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఏం చేశారని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబం పదేళ్లలో 3 లక్షల కోట్ల అక్రమ సంపద కూడగడితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే 60 వేల ఉద్యోగాలను అందించిందన్నారు. హైదరాబాదులోనే 30 వేల ఎకరాల ప్రభుత్వ భూమిని తమ సన్నిహితుల పేర్లతో దోచుకున్నారని ఆరోపించారు.భూములను దోచుకోవడానికే కేసీఆర్ ధరణి తీసుకొచ్చారని చెప్పారు. త్వరలో కేసీఆర్ కుటుంబం తీహార్ జైలుకే వెళ్లడం ఖామని విమర్శించారు. పెద్ద మొత్తంలో రేషన్ కార్డులు, ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, పింఛన్లు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ వంటి పథకాలు ప్రజలకు మేలు చేస్తున్నాయని చెప్పారు. ఇవి రాహుల్ గాంధీ నాయకత్వంలో ప్రకటించిన హామీలే అని గుర్తు చేశారు, వాటిని సీఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారని ప్రశంసించారు. కేసీఆర్ కుటుంబం తమ స్వార్థ ప్రయోజనాల కోసమే పని చేసిందని, కానీ రాహుల్ గాంధీ కుటుంబం దేశ ప్రజల కోసం తమ ఆస్తులను ప్రజలకు అంకితం చేశారని అలాంటి కుటుంబం పై ఆరోపణలు చేసే అర్హత హక్కు కేసీఆర్ కుటుంబానికి లేదని పేర్కొన్నారు,పిసిసి ప్రధాన కార్యదర్శిగా తన నియామకానికి సహకరించిన కేంద్ర నాయకత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్ మరియు జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వారికి నేను రుణపడి ఉంటాను అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్,మాజీ మార్కెట్ చైర్మన్ ఆకార భాస్కర్ రెడ్డి,కాంగ్రెస్ నేతలు ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొరివి అరుణ్,కట్ల సతీష్,లింగంపల్లి బాబు,సముద్రాల అజయ్,బాలబద్రి శంకర్, బొబ్బిలి విక్టర్, అస్తపురం రమేష్, స్వరూప పాల్గొన్నారు.



## జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా వరాల నరసింగం

**నియామక ఉత్తర్వులు అందజేసిన డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ**

కరీంనగర్,జూలై 19(వాయిస్ టుడే): చొప్పదండి నియోజకవర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు వరాల నరసింగంను జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా నియమిస్తూ మానకొండూరు ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నియామక ఉత్తర్వులు అందజేశారు. గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా పనిచేస్తూ మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా గతంలో జిల్లా కాంగ్రెస్ నాయకునిగా పార్టీకి సేవ లందించడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ పట్ల నా విధేయతను గుర్తించిన మంత్రి పొన్నం ప్రభాకర్,చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, నాకు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా పదవి ఇచ్చిన డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం మరియు జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని వరాల నరసింగం తెలిపారు.



## వివేకనంద కళాశాలలో ఘనంగా బోనాల ఉత్సవాలు

కరీంనగర్, జూలై 19(వాయిస్ టుడే): స్థానిక వివేకానంద డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ఘనంగా బోనాల ఉత్సవాలను నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతిగా నిలిచే ఈ ఉత్సవాలను ప్రతి ఏటా ఆషాడ మాసంలో జరుపుకోవడం ఆనవాయితీ అని అన్నారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి పండుగ వాతావరణంలో పోతరాజుల విన్యాసాలు అమ్మవేషాధరనతో బోనం ఎత్తుకొని చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనాలను సమర్పించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్, ఏవో బండి శ్రావణ్ కుమార్, ఏసిఓబి సంపత్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ధనపురి సాగర్, బైరం మహేష్, విభాగాధిపతులు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రజా పాలన చూసి కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

**బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీలో చేరిక**

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూలై 19 : చొప్పదండి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేస్తున్న అభివృద్ధి, నీతి నిజాయితీతో కూడిన పరిపాలనకు ఆకర్షితులై బోయినిపల్లి మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు కట్ట గోవర్ధన్ గౌడ్ మరియు మానువాడ గ్రామానికి చెందిన దాదాపు 20 మంది బి ఆర్ ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కూస రవీందర్ ,మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, బోయినపల్లి సింగిల్ విండో చైర్మన్ జోగినపల్లి వెంకట రామారావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమరెడ్డి మహేశ్వర్ రెడ్డి, నాగుల వంశీగౌడ్, ఏఎంసి వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి తదితరులు ఉన్నారు

## స్వచ్ సర్వేక్షన్ లో రాష్ట్రంలో 17వ స్థానం సాధించిన జమ్మికుంట మున్సిపాలిటీ

**మున్సిపల్ కమిషనర్, అధికారులను, సిబ్బందిని అభినందించిన సిడిఏంఏ**



జమ్మికుంట జూలై 19 (వాయిస్ టుడే): రాష్ట్రంలో ఉన్న 143 మున్సిపాలిటీల పరిధిలో గతంలో ఇంటిపన్ను వసూళ్లలో రెండు ఆర్థిక సంవత్సరాలు మొదటి స్థానం సాధించి అరుదైన చరిత్ర సృష్టించిన జమ్మికుంట మున్సిపాలిటీ. శనివారం జమ్మికుంట మున్సిపాలిటీ స్వచ్ సర్వేక్షన్ లో రాష్ట్రంలో 17వ స్థానం సాధించడం అభినందనీయమని సిడిఏంఏ శ్రీదేవి మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్, అధికారులను, సిబ్బందిని అభినందించినట్లు కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ 2023 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో 142 మున్సిపాలిటీలలో 92వ స్థానం, దేశంలో ఉన్న 4416 మున్సిపాలిటీలలో 1216వ స్థానంలో జమ్మికుంట మున్సిపాలిటీ నిల్వగా, 2024 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో 143 మున్సిపాలిటీలకు జమ్మికుంట మున్సిపాలిటీ 17వ స్థానం, దేశంలో 4589 మున్సిపాలిటీలకు గాను జమ్మికుంట మున్సిపాలిటీ 217వ స్థానం సాధించడం హర్షణీయమని ఆయన అన్నారు. స్వచ్ సర్వేక్షన్ లో జమ్మికుంట 17వ స్థానంలో నిలిపే విధంగా కష్టపడ్డ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, గత పాలకవర్గ సభ్యులకు, మున్సిపల్ అధికారులకు, సిబ్బందికి కమిషనర్ మహమ్మద్ అయాజ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు పలువురు పాల్గొన్నారు.



## కాకతీయ ఈ టెక్నో స్కూల్లో ఘనంగా బోనాల వేడుకలు

**::: విద్యాసంస్థల చైర్మన్ ఆవిర్నేని సుధాకర్ రావు**

జమ్మికుంట జూలై 19 (వాయిస్ టుడే): జమ్మికుంట పట్టణ కాకతీయ విద్యాసంస్థల ఆధ్వర్యంలో బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ ఈ టెక్నో స్కూల్ స్కూల్లో బోనం ఎత్తుకొని అందరికీ మంచి జరగాలని, అష్ట ఐశ్వర్యాలు కలగాలని, ఆయురారోగ్యాలు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు విద్యార్థులకు సంస్కృతి సంప్రదాయాలను తెలియజేయడం ఎంతో అవసరం అన్నారు. విద్యార్థులకు పండగల యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం ఎంతో అవసరం అన్నారు. విద్యార్థులు ప్రతి విషయాన్ని తెలుసుకోవడంలో ఆసక్తిని చూపించాలన్నారుకాకతీయల విద్యాసంస్థల చైర్మన్ ఆవిర్నేని సుధాకర్ రావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని విషయాలలో అవగాహన కలిగి ఉండాలన్నారు. అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. విద్యార్థుల వేషధారణ అందరిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులు అమ్మవారి వేషధారణ, పోతురాజు వేషధారణ మొదలగు వేషధారణలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పుష్‌పుల్‌ను వరంగల్ నుంచి నడపండి

## నెక్కొండలో శాతవాహన, పద్మావతి, ఇంటర్‌సిటీకి హాల్టింగ్ ఇవ్వాలి.. కేంద్ర రైల్వే మంత్రికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ వినతి



వరంగల్ (వాయిస్‌టుడే) జూలై 19 : పుష్‌పుల్ రైల్‌ను వరంగల్ నుంచే నడపాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్ కేంద్ర రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్ కు విజ్ఞప్తి చేశారు. అలాగే నెక్కొండలో శాతవాహన, పద్మావతి, ఇంటర్‌సిటీ రైళ్లకు హాల్టింగ్ ఇవ్వాలని కోరారు. ఈమేరకు శనివారం కేంద్ర రైల్వే శాఖా మంత్రి అశ్విన్ వైష్ణవ్ కి వినతిపత్రం అందించారు. కాజీపేట లోని అయోధ్యపురంలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పనులను ఆయన ప్రారంభించేందుకు కేంద్ర మంత్రి శనివారం రాగా, అయన ను కలసి విన్నవించారు. అనంతరం గంట రవికుమార్ మాట్లాడుతూ ఇంతకుముందు వరంగల్ నుంచి తెల్లవారు జామున పుష్‌పుల్ రైలు నడిచేదని గుర్తు చేశారు. ప్రస్తుతం ఉదయం కాజీపేట నుంచి హైదరాబాద్‌కు పుష్‌పుల్ నడుస్తోందన్నారు. కేవలం మధ్యాహ్నం వేళ మాత్రమే వరంగల్ నుంచి నడుపుతున్నారని, అలాగే రాత్రి కాజీపేట వరకే నడుస్తోందని వాపోయారు. పుష్‌పుల్‌ను ఉదయం, రాత్రి వరంగల్ వరకు నడిపి పేద ప్రయాణికులకు సహకరించాలని కేంద్రమంత్రిని కోరినట్టు గంట రవికుమార్ పేర్కొన్నారు. అలాగే నెక్కొండ రైల్వే స్టేషన్‌పై దృష్టి సారించాలని గంట రవికుమార్ కోరారు. ఇటీవల కాలంలో ప్రయాణికుల రద్దీ పెరిగిన నేపథ్యంలో అక్కడ శాతవాహన, పద్మావతి, ఇంటర్‌సిటీ రైళ్లకు హాల్టింగ్ కల్పించాలని కేంద్ర మంత్రిని కోరినట్టు తెలియ చేశారు. దీనికి కేంద్రమంత్రి సానకూలంగా స్పందించినట్టు పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా రైల్వే అభివృద్ధికి కేంద్రం ఎంతో కృషి చేస్తోందన్నారు. దీనికి నిదర్శనం మూడో రైల్వే పనులు శరవేగంగా నడవడమేనన్నారు.



## ప్రభుత్వ వసతి గృహాల ఆకస్మిక తనిఖీలు

తొర్రూరు, జులై 19 వాయిస్ టుడే: తొర్రూరు మండల పరిధిలోని వెనుకబడిన తరగతుల బాలుర వసతిగృహం, చర్లపాలెం హాస్టల్, మహాత్మ జ్యోతిరావు పూలే తొర్రూర్ స్కూల్ , 14 వ వార్డులోని బాయ్స్ హాస్టళ్ళను మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ హాస్టల్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. హాస్టల్ వార్డెన్ అందుబాటులోకి అక్కడున్న స్కావెంజర్స్ ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గురుకుల పాఠశాలలో నాణ్యమైన విద్య అందించుటకు కృషి చేస్తుందని కావున వార్డెన్ పిల్లల పట్ల శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం పరిసర ప్రాంతాలను కలియ తిరుగుతూ డైనింగ్ హాల్ నీట్ గా ఉంచుకోవాలని సూచించారు ఆహార నియమాలు పిల్లలకు ఇస్తున్న మెనూ పరిశీలించి పిల్లలకిస్తున్న ఆహారాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. భోజన రుచికరంగా ఉంటుందా అని అడిగి వివరాలు తెలుసుకున్నారు. స్టాక్ ఎంత ఉంది పలు రిజిస్టర్లను తనిఖీ చేశారు. అనంతరం ఎం జె పి స్కూల్ తొర్రూరు పలు రిజిస్టర్లు తనిఖీ చేసి పిల్లలకు ఇస్తున్న మెనూ పరిశీలించారు టాయిలెట్స్ ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కట్టాస్వామి , శానిటరీ ఇన్స్పెక్టర్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



## టీచర్ల సమస్యల పరిష్కారానికి పోరాటం

### ::: ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరాచారి

తొర్రూరు, జులై 19 వాయిస్ టుడే : టీచర్ల సమస్యల పరిష్కారానికి ఎస్టీయూ టీఎస్ అలుపెరుగని పోరాటాలు చేస్తుందని ఆ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరాచారి తెలిపారు. శనివారం తొర్రూరు మండలంలోని గుర్తూరు హై స్కూల్, పిఎస్, మోడల్ స్కూల్ తోపాటు జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్టీయూ టీఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకరాచారి మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు మరియు ఉపాధ్యాయల పెండింగ్ సమస్యలైనా సిపిఎస్ రద్దు, పెండింగ్ బిల్లుల చెల్లింపులు, సర్వీస్ రూల్స్ సాధన, నగదు రహిత వైద్య సేవలు, 317 జీఓ సమస్యల సాధనకు, మోడల్ స్కూల్ టీచర్ల సర్వీస్ అంశాలు, మెడికల్ రియంబర్స్మెంట్ మరియు జీరో వన్ జీరో సమస్యల పరిష్కారానికి ఎస్టీయూ టీఎస్ కృషి చేస్తుందని తెలిపారు. ఉపాద్యాయులు పాఠశాలల సంరక్షనకి అంకితమై సమరశీల ఉద్యమాలకు సిద్ధంగా వుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యాకూబ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు చంద్రప్రకాష్, డి. చంద్రమౌళి, గుంటుక శ్రీనివాస్, ఎస్టీయూ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి చేయూతనివ్వాలి: డీఈవో రవీందర్‌రెడ్డి



తొర్రూరు, జులై 19 వాయిస్ టుడే : ప్రభుత్వ బడుల అభివృద్ధికి స్థానికులు చేయుట అందించాలని డిఈఓ రవీందర్ రెడ్డి అన్నారు. లయన్స్ క్లబ్ మాజీ జిల్లా గవర్నర్ తమ్మెర లక్ష్మీనరసింహారావు జన్మదినం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుణి ఆధ్వర్యంలో శనివారం డివిజన్ కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన డీఈవో సేవా తరుణి ప్రతినిధులతో కలిసి విద్యార్థులకు నోటు పుస్తకాలు అందించారు. సేవా తరుణి అధ్యక్షురాలు తుమ్మూరు శ్రీదేవి రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో డీఈవో మాట్లాడుతూ సమాజాన్ని సన్మార్గంలో నడపడంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుణి కృషి ఎనలేనిదని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాల కల్పన, విద్యార్థుల అభివృద్ధికి సంస్థ పాటుపడటం ప్రశంసనీయమన్నారు. సేవా తరుణి ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు సమాజ పురోగతికి దోహదపడతాయన్నారు. అనంతరం వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమం లో ఎంఈఓ బుచ్చయ్య, లయన్స్ రీజియన్ సలహాదారు డాక్టర్ రాజేందర్ రెడ్డి, డిస్టిక్ జిఎల్ టి కోఆర్డినేటర్ శారద, డాక్టర్ పి కిరణ్ కుమార్ జోన్ చైర్ పర్సన్ వజినపల్లి దీప, సేవాతరుని ప్రధాన కార్యదర్శి కూన పద్మావతి, కోశాధికారి వేముల మంజుల, శైలజ, ఉమా రెడ్డి, రజిని, సబిత, విమల తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయాన్ని సాధించాలి

### బిజెపి రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఆనంద్ గౌడ్

### గ్రామాల్లో అభివృద్ధి పనులకే కాదు, సంక్షేమ పథకాలను అందిస్తున్నది మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వమే: బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్



వరంగల్ (వాయిస్‌టుడే) జూలై 19 : స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల సమావేశం ను భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్ అధ్యక్షతన వరంగల్ హంటర్ రోడ్డు లో శనివారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిలుగా బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా అధ్యక్షులు ఆనంద్ గౌడ్ , జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ లు హాజరై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అనంతవరం సమావేశానికి ఉద్దేశించి వారు మాట్లాడుతూ... ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పోటీ చేసేందుకు బిజెపి సిద్ధంగా ఉంది. గ్రామాల్లో అభివృద్ధి పనులకే కాదు, గ్రామీణ ప్రాంతవాసులకు సంక్షేమ పథకాలను అందిస్తున్నది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వమే. ఇదే అభివృద్ధి మంత్రాన్ని ప్రజలకు వివరిస్తాం, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరేస్తాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి, గ్రామస్థాయి వార్డ్ మెంబర్ నుంచి జిల్లా పరిషత్ చైర్మన్ వరకు బీజేపీ అభ్యర్థులే గెలవాలనీ, కార్యకర్తల బలం ఉన్న పార్టీ బీజేపీదే, వారి కష్టం ఎప్పుడూ మర్చిపోము. భారత ప్రధాని మోడీ సర్కార్ మూడు నెలల రేషన్ బియ్యం ఇచ్చిందని ,రైతులకు బోనస్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ మోసం చేసిందని, దేశంలో మతం పేరుమీద ఓట్లు అడిగిన పార్టీ కాంగ్రెసని అన్నారు. రేవంత్ రెడ్డి కేబినెట్‌లో ఎంత మంది బీసీలు ఉన్నారు? కుల గణన ప్రకారం కనీసం 8 మంత్రిత్వ పదవులు కూడా ఇంకా లేదని, మతపరమైన రిజర్వేషన్లు ఉండకూడదని బీఆర్ అంబేద్కర్ స్పష్టం చేశారు. ఆ రాజ్యాంగాన్ని మేము గౌరవిస్తాం. రాష్ట్రంలో వేలాది గ్రామాలకు అభివృద్ధికి నిధులు మంజూరు చేసింది బిజెపి కేంద్ర ప్రభుత్వమే. గ్రామాల్లోకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించండి అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రతి గ్రామం సభ్యులు వన్నాల శ్రీరాములు, మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వంగాల సమ్మిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, వన్నాల వెంకటరమణ, ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్, మల్లాడి తిరుపతిరెడ్డి, డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, జిల్లా మాజీ చెప్పి వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు మరియు రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు బన్న ప్రభాకర్, రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు బండి సాంబయ్య యాదవ్, రాష్ట్ర నాయకులు జలగం రంజిత్ రావు, రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బైరి మురళి కృష్ణ, గోగికర్ అనిల్ మరియు జిల్లా, మండల పధాధికారులు, వివిధ మోర్చా జిల్లా నాయకులు పాల్గొన్నారు.



## రైతు ప్రమాద బీమా ప్రొసిడింగ్ కాపీ అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూలై 19 : బోయినిపల్లి మండలం జెగ్గరావుపల్లి కి చెందిన చాడ జయపాల్ రెడ్డి ప్రమాద వశాత్తూ మరణించగా వీరి నామినీ అయిన ఆయన భార్య చాడ లక్ష్మి సుమలత రైతు భీమా పథకం క్రింద ఎల్ఐసి నుండి 5 లక్షల రూపాయలు వారి ఖాతాలో జమ కాగా దీనికి సంబందించిన ఉత్తర్వులు ఈ రోజు మర్లపేట గ్రామంలో నిర్వహించిన పామాయిల్ తోటలో గెలల కోత కార్యక్రమానికి విచ్చేసిన చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం చాడ లక్ష్మి సుమలత కు అందజేశారు.. జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి అఫ్జల్ బేగం , సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్ , ఏఎంసి చైర్మన్ బోయిని ఎల్లేష్ , నర్సింగాపూర్ సింగిల్ విండో చైర్మన్ ముదిగంటి సురేందర్ రెడ్డి , ఎంపీడీవోజయశీల , తహసిల్దార్ నారాయణ రెడ్డి , మండల వ్యవసాయ అధికారి ప్రణీత, ఏఈఓ రజిత, ఏఎంసీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీంరెడ్డి మహేశ్వర్ రెడ్డి, మాది జెడ్పిటిసి పులి లక్ష్మీపతి, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## పరామర్శ

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూలై 19 : చొప్పదండి నియోజకవర్గం బోయినిపల్లి మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన పొన్నాల కనుకవ్వ ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందాగా వారి కుటుంబ సభ్యులను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శించారు



## మధ్యలోనే ఆపేసిన కల్వర్టు పనులు

### అవస్థలు పడుతున్న గ్రామస్తులు

ఆసిఫ్ నగర్, జూలై 19(వాయిస్ టుడే): కొత్తపల్లి మండలం ఆసిఫ్ నగర్ (బావుపేట) గ్రామంలో వేములవాడ ప్రధాన రహదారి నుండి గ్రామంలోకి వెళ్ళే ప్రధాన రోడ్డుపైన కల్వర్టు కోసం నెల రోజుల క్రితం రొడ్డును తవ్వి ఎలాంటి పనులు చేయకుండా నెల రోజులుగా ఎక్కడి మట్టి అక్కడే వదిలి వేయడంతో ప్రధాన రోడ్డుపైన కల్వర్టు కోసం తవ్విన మట్టి కుప్పలు ఉండటంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు గాని, నాయకులు గాని ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి కల్వర్టు నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



## మహిళలను ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయడమే సర్కారు లక్ష్యం

### ::: గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం

కరీంనగర్, జూలై 19(వాయిస్ టుడే): కరీంనగర్ కళాభారతిలో జరిగిన ఇందిరా మహిళా శక్తి సంబరాలకు ముఖ్య అతిథిగా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం హాజరై, మహిళా సంఘాలకు రుణాలు, భీమా చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా సత్తు మల్లేశం మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చడమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ లక్ష్యమని,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ప్రభుత్వ పాఠశాలల యూనిఫాంల కుట్టుపని,పెట్రోల్ బంకుల కేటాయింపు వంటి పథకాల ద్వారా మహిళలకు స్వయం ఉపాధి కల్పిస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ పమేలా సత్పతి అధికారులు పాల్గొన్నారు.

# 2026లో కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ప్రారంభం

తెలంగాణకు మోడీ అందించిన మెగా ప్రాజెక్ట్

తెలంగాణ దశాబ్దాల కలను సాకారం చేసిన మోడీ

కాజీపేట కోచ్ ఫ్యాక్టరీతో నిరుద్యోగులకు ఉపాధి

రైల్వే కోచ్ లు, రైలు ఇంజన్ లు, మెట్రో రైళ్ల తయారీ

కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్

కాజీపేట రైల్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ పనులను పరిశీలించిన మంత్రులు

భూనిర్వాసితులకు ఉద్యోగాలు రాష్ట్ర ప్రభుత్వం రిఫర్ చేయాలి

ఎంత త్వరగా భూమి ఇస్తే అంత త్వరగా ఎయిర్‌పోర్ట్

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.. స్వాగతం పలికిన నాయకులు, కార్యకర్తలు, అధికారులు





వాయిస్ టుడే, కాజీపేట తెలంగాణకు ప్రధాని మోదీ అందించిన పెద్ద ప్రాజెక్ట్ కాజీపేట రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ అని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు శనివారం కాజీపేటలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నెలకొల్ప బోతున్న కాజీపేట రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ పనులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ సందర్శించారు ఈ సందర్భంగా మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కాజీపేటలో రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ నిర్మాణం జరుగుతోందని, రైల్వే కోచ్ మాన్యుఫ్యాక్చరింగ్ ఫ్యాక్టర్ అనేక సంవత్సరాలుగా ప్రజల కలగా ఉందని, కలను సాకారం చేసిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకే దక్కుతుందని కేంద్ర రైల్వేశాఖా మంత్రి అశ్వినీవైష్ణన్ అన్నారు. కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను అధికారులు కేంద్ర మంతులకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి అశ్వినీవైష్ణవ్ మాట్లాడుతూ 800 కోట్ల రూపాయలతో ఈ పరిశ్రమ ఏర్పాటు జరుగుతోందని.. 2026 నాటికి ఈ యూనిట్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్రారంభమవుతుందని అన్నారు. కాజీపేట రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ఒక మెగా ఫ్యాక్టరీ రూపుదిద్దుకుంటోందని, ఇక్కడ రైల్వే కోచ్ లు, ఇంజిన్లతో పాటు మెట్రో రైళ్ల తయారీ, డిజైన్ పనులు కూడా జరుగుతాయని ఆయన తెలిపారు. బహుళ రకాల రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ కార్యకలాపాలు ఇక్కడ కొనసాగుతాయని వివరిఉఅంచారు. ప్రాజెక్టు పురోగతిపై సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ జిల్లా ప్రజల తరపున మరియు తెలంగాణ రాష్ట్ర ప్రజల తరపున ప్రధాని నరేంద్ర మోడీకి మరియు రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ యూనిటి ద్వారా సుమారు వేల మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు, అలాగే పరోక్షంగా వేలాది మందికి ఉపాధి లభిస్తుందని అన్నారు. తెలంగాణలో మొత్తం 40 రైల్వే స్టేషన్ల అభివృద్ధి జరుగుతోందని.. వరంగల్ రైల్వే స్టేషన్ అభివృద్ధి కూడా అందులో భాగమేనని ఆయన పేర్కొన్నారు. వరంగల్ శాతం పనులను కేంద్ర ప్రభుత్వం టెక్స్ టైల్ ఇండస్ట్రీని మంజూరు చేసి పూర్తిచేసిందన్నారు. వేయి స్తంభాల గుడిలో మంటపాన్ని పునరుద్ధరించడం జరిగిందని తెలిపారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్ అవసరం ఎంతో ఉందని గత బీఆర్ఎస్ పాలన సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కు అనేకసార్లు లిఖితపూర్వకంగా విన్నవించానని కిషన్ రెడ్డి తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన భూమిని సేకరించి సివిల్ ఏవియేషన్ శాఖకు అప్పగిస్తే వరంగల్ ప్రజలకు విమాన రాకపోకల సౌకర్యం కలుగుతుందని కిషన్ రెడ్డి తెలిపారు. ప్రధాని మోదీ తెలంగాణకు ఏం ఇచ్చారు? బిజెపీ ఏం తెచ్చిందని ప్రశ్నిస్తున్న వారు తమ కళ్లు తెరివి చూడాలని.. చెవులుంటే వినాలని ఎద్దేవా చేశారు. కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్వయంగా కాజీపేటకు వచ్చి రైల్వే మాన్యుఫాక్చరింగ్ పనులను పర్యవేక్షించడం.. ఆయన రైల్వేల అభివృద్ధిపై దూపుతున్న నిబద్ధతకు నిదర్శనం అన్నారు. వందేభారత్ రైళ్లు, రైల్వే స్టేషన్ల అభివృద్ధి, రైల్వేల విస్తరణ వివిధ అభివృద్ధి కార్యక్రమాలతో అశ్వినీ వైష్ణన్ తెలంగాణ రైల్వేల ముఖచిత్రాన్ని మారుస్తున్నారని కిషన్ రెడ్డి అభిప్రాయం వ్యక్తంచేశారు. భూనిర్వాసితులకు ఉద్యోగాల విషయంలో రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి రిఫర్ చేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట అధ్యక్షులు రామచందర్ రావు, మాజీ మంత్రి విజయ రామారావు, మాజీ ఎంపీ సీతారాం నాయక్, మాజీ ఎమ్మెల్యేలు ధర్మారావు, అరూరి రమేష్, వన్నాల శ్రీరాములు, బిజెపి హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శంకర్‌పల్లి రైల్వేస్టేషన్‌కు విచ్చేసిన కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్





చేవెళ్ల... జూలై 19(వాయిస్ టుడే)శంకర్ పల్లి రైల్వే స్టేషన్ కు విచ్చేసిన అశ్విని వైష్ణవ్ కు చేవెళ్ళ నియోజకవర్గంలో పలు సమస్యలపై వినతి పత్రం అందజేసిన చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య.శంకర్ పల్లి రైల్వే స్టేషన్ లో పలు రైళ్లను ఆపాలని కోరారు. 1) ట్రైన్ నెంబర్ 17319 హుబ్లీ జంక్షన్ నుండి హైదరాబాద్ వెళ్లే రైలు...2) ట్రైన్ నెంబర్ 18520 ముంబై ఎల్.టి.టి నుండి విశాఖపట్నం జంక్షన్ రైలు...3) ట్రైన్ నెంబర్ 12750 బీదర్ నుండి మచిలీపట్నం... 4) ట్రైన్ నెంబర్ 17320 హైదరాబాద్ నుండి హుబ్లీ జంక్షన్ రైలు... 5) ట్రైన్ నెంబర్ 18519 విశాఖపట్నం జంక్షన్ నుండి ముంబై రైలు... 6) ట్రైన్ నెంబర్ 12749 మచిలీపట్నం నుండి బీదర్ మరియు చేవెళ్ల నియోజకవర్గం లో ఈ రైల్వే RUBలను మంజుచేయాలి కొరారు. 1) బ్రిడ్జి సంఖ్య. 134 మరియు 135 చిట్టిగిద్ద వద్ద... 2)బ్రిడ్జి సంఖ్య. 156 ముబారక్ పూర్ గ్రామం వద్ద... ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి వర్యులు గౌరవ కిషన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి , ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా

## రూ.1,09 000లు లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్

కూకట్ పల్లిబీ జులై 19(వాయిస్ టుడే) : కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ కు చెందిన లోని రాచూరి సంధ్యారాణికి 1,09 000 రూ.59వేలు, 2) అల్లాపూర్ కు చెందిన చంద్రమౌళికి రూ. 50వేలు, మంజూరైనవి కూకట్ పల్లి టిపిసిసి ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్య మంత్రి సహాయనిదికి ధరకాస్తూ చేసుకోగా రూ.1,09లు మంజురు అయ్యాయని, అట్టి చెక్కులను బండి రమేష్ చేతుల మీదుగా మూసాపేటలోని హేమదుర్గ భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మయ్య, తూము వేణు, మస్తాన్ రెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.




# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా గ్రీన్ ఇండియా మిషన్

## మొక్కలు పెంచండి కాలుష్యాన్ని నివారించండి

## ముఖ్య అతిథిగా పాల్గొన్న అగ్రికల్చర్ ఏఓ నర్మదా

భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : భద్రాద్రి కొత్తగూడెం శ్రీ చైతన్య పాఠశాల మెయిన్ బ్రాంచ్ నందు జరిగిన స్మార్ట్ లివింగ్ గ్రీన్ ఇండియా ప్రోగ్రాం ను పాఠశాల ప్రిన్సిపల్ అనిల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అగ్రికల్చర్ ఏవో నర్మదా ముందుగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రీన్ ఇండియా స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం అనేది పర్యావరణాన్ని పరిరక్షించడం వనరులను సమర్ధవంతంగా ఉపయోగించటం అని అన్నారు. జీవవైవిద్యం పెంచడం వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలపై దృష్టి పెడుతుంది అని, సేవ్ ట్రీ సేవ్ ది వాటర్ మొక్కలు పెంచడం వల్ల కాలుష్యాన్ని నివారించవచ్చుఅని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించటం చాలా ఆనందంగా ఉందని, పిల్లలకు రేపటి భవిష్యత్ తరాలలో జీవన విధానాలు ఇలాంటి కార్యక్రమాల వలన మెరుగుపరుచుకుంటారని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్ నాగరాజు, ప్రిన్సిపల్ అనిల్, డీన్ రామబ్రహ్మం, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# తొర్రూరులో అదనపుకోర్టు ఏర్పాటును పరిశీలించిన ప్రిన్సిపల్ జిల్లా జడ్జి

తొర్రూరు, జులై 19 వాయిస్ టుడే : ఇటీవల తొర్రూర్ లో మంజూరైన అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు పరిశీలన నిమిత్తం జిల్లా ప్రిన్సిపల్ జిల్లా జడ్జి మహమ్మద్ అబ్దుల్ రఫీ శనివారం స్థానిక కోర్టు పరిసరాలను సందర్శించారు. మరిపెడలో నూతన కోర్టు ఏర్పాటు , పరిసరాల సందర్శన అనంతరం తొర్రూర్ కు విచ్చేసారు. ఈ సందర్భంగా స్థానిక జూనియర్ సివిల్ జడ్జి దామెర దీరజ్ ప్రిన్సిపల్ జడ్జిని ఆహ్వానించగా ఆయనవెంట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ముకుందారావు గారు, జనరల్ సెక్రటరీ అశోక్, వైస్ ప్రెసిడెంట్ ఆర్కే ఘణపురం, ట్రెసరర్ నాగరాజు, ఇ.సి మెంబర్ భాస్కర్ న్యాయవాదులు వల్లపు ఐలోని, బిక్షపతి, యాకాంబరం, కోర్టు సిబ్బంది, తొర్రూరు ఆర్డీవో,తహసీల్దార్, తొర్రూరు సిఐ, ఎస్సై,తదితరులు పాల్గొన్నారు.



# అకాల వర్షాలకి నాలుగు బర్రెలు మృతి

## ::: అనిరుధ్‌రెడ్డి రూ.20,000 ఆర్థిక సహాయం

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా (ప్రతినిధి) (జడ్చర్ల:) : బాలానగర్ మండల కేంద్రానికి చెందిన భాగం మల్లయ్య స/%శీ% పెద్ద బాలయ్య యాజమాన్యంలో ఉన్న బర్రెలు శుక్రవారం ఉరుములు, మెరుపులతో కూడిన అకాల వర్షాల కారణంగా మృతి చెందిందన ఈ విషాద ఘటనపై స్పందించిన జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి, పాడి రైతు కుటుంబానికి రూ. 20,000/- ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రాగుల రమేష్, బొట్టు వెంకటయ్య, భాస్కర్ గౌడ్, బిజ్జ శివ, రవి, సత్యాయ తదితరులు పాల్గొన్నారు.




# శ్రీవాణి డిగ్రీ, పిజి కళాశాలలో బోనాలు, గోరింటాకు సంబరాలు

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా జులై-19వాయిస్ టుడే: సుల్తానాబాద్ శ్రీవాణి జూనియర్ డిగ్రీ, పిజి కళాశాలలో శనివారం బోనాలు, గోరింటాకు సంబరాలు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ సంబరాల్లో విద్యార్థినులు, అధ్యాపకులు, సిబ్బంది కళాశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది. విద్యార్థినులు రంగురంగుల దుస్తులు ధరించి, బోనాలను అలంకరించి తీసుకువచ్చారు. సంప్రదాయబద్ధంగా అమ్మవారికి బోనాలను సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థినులు జానపద నృత్యాలు, పాటలతో అలరించారు. గోరింటాకు సంబరాల్లో భాగంగా విద్యార్థినులు ఒకరి చేతికి ఒకరు గోరింటాకు పెట్టుకుని సందడి చేశారు. వివిధ రకాల డిజైన్లతో చేతులను అలంకరించుకుని ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ శశాంక మాట్లాడుతూ, మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడం చాలా ముఖ్యమన్నారు. ఇటువంటి వేడుకలు విద్యార్థులలో సాంస్కృతిక స్ఫూర్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బండారి కమలాకర్ ,బాలసాని శ్రీనివాస్, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు..



# ప్రాథమిక పాఠశాల హనుమాండపల్లెను సందర్శించిన విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా జులై-19వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండలం హనుమండ్లపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ను మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య సందర్శించారు, గంధం లక్ష్మీనారాయణ డొనేట్ చేసిన 80 నోటుబుక్కులు, పెన్నులు ప్యాకెట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు డోనరును ఎంఈఓ అభినందించారు, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జయపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఏఐవైఎఫ్ లక్ష్మీదేవిపల్లి మండల కమిటీ ఎన్నిక

భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : సిపిఐ లక్ష్మీదేవిపల్లి 4వ మండల మహాసభ మండలంలోని హమాలి కాలనీ నందు శుక్రవారం జరిగింది. ఈ మహాసభలో ఏఐవైఎఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులుగా లగడపాటి రమేష్, ప్రధాన కార్యదర్శిగా చంద్రగిరి ప్రసాదరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా వినోద్ కుమార్, ఉపాధ్యక్షులుగా జర్పులహరి, బానోత్ పరశురాం, సహాయ కార్యదర్శిలుగా లావుడియా రాము, తేలూరి నరసింహారావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు తమపై నమ్మకంతో పదవీ బాధ్యతలు అప్పజెప్పినందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుత సమాజంలో యువత ఎదుర్కొంటున్న సమస్యల పై ఉద్యమాలు చేసి పరిష్కారం దిశగా పనిచేస్తామని తెలిపారు.



## కొల్లూరులో పీఆర్టీయూ సభ్యత్వ నమోదు

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా జూలై 19 : (జడ్చర్ల )నవాబుపేట్ మండల పరిధిలోని వివిధ పాఠశాలల్లో మండల పీఆర్టీయూ–టీఎస్ సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం రెండు రోజులుగా కొనసాగుతుంది. శనివారం మండల పరిధిలోని కొల్లూరు చుట్టుపక్కల గ్రామాలలో గల పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. పీఆర్టీయూ–టీఎస్ మండల అధ్యక్షులు యాదయ్య,మండల ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ గౌడ్ ,సంఘ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కృష్ణ సాగర్, శ్రీనివాస్ రెడ్డి మండల అసోసియేట్ అధ్యక్షులు,రాంచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో బోనాల సంబరాలు

హుజూర్ నగర్ జులై 19 (వాయిస్ టుడే ప్రతినిధి) : హుజూర్ నగర్ పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో తెలంగాణ పండగ అయిన బోనాల పండుగను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమణారావు మాట్లాడుతూ విద్యార్థులకు మన సంస్కృతి సాంప్రదాయాలపై అవగాహన ఉండాలని అన్ని పండగల వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు తెలంగాణ బోనాల సంస్కృతిని ప్రతిబింబించేలా గ్రామదేవతల పోతురాజుల వేషధారణల అలంకరణలో అందర్నీ అలరించారు. చిన్నారులు బోనాలతో వచ్చి అమ్మవారికి సమర్పించుకున్నారు. ముదిరాజ్ వేషంలో చిన్నారులు వాళ్ళ ఆటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పి పి టి ఇన్చార్జి సంధ్య ఉపాధ్యాయులు మమత, నందిని, శ్రీకళ లక్ష్మి, ప్రైమరీ ఇంచార్జ్ నాగ కన్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



### నిజాంపేట్ బోనాల ఉత్సవాలకు రావాలని ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆహ్వానించిన మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ & నిర్వాహకులు

కుత్బుల్లాపూర్ జులైలి19(వాయిస్ టుడే) : ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద నిజాంపేట్ లో ఆదివారం రోజు జరిగే బోనాల ఉత్సవాలకు అలాగే సోమవారం రోజు జరిగే రాజీవ్ గృహకల్ప లో తొట్టెలు వేడుకకు నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ & సాంబశివారెడ్డి మిత్ర బృందం , జెఎస్ఆర్ యూత్ సభ్యలతో కలిసి ఎమ్మెల్సీ & ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికలను అందజేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాంబ శివ రెడ్డి, నీరుడు యాదగిరి, బిక్షపతి, జలగం చంద్రయ్య, నర్సింగ్, శ్రీను,కురుమూర్తి జెఎస్ఆర్ యూత్ సభ్యులు ప్రవీణ్, చరణ్, ఉమా శంకర్, సందీప్,ఆవుల రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.




### సురారంలోని నాలెడ్జ్ ఐకాన్ స్కూల్లో ఉత్సవాన్ని భక్తి శ్రద్ధలతో బోనాలు

కుత్బుల్లాపూర్ జులై 19( వాయిస్ టుడే) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం విలేజ్ నాలెడ్జ్ ఐకాన్ స్కూల్ లో బోనాల ఉత్సవాన్ని భక్తి శ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, విద్యార్థులు పోతురాజు వేషధారణలో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. అలాగే పల్లకీ ఊరేగింపు, సంప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల ఆవరణ సంప్రదాయ అలంకరణలతో కళకళలాడింది.పాఠశాల కరస్పాండెంట్ ఎం.వై. రాజేష్ కుమార్ మాట్లాడుతూ సాంప్రదాయాలు, సంస్కృతి, మానవ విలువలు విద్యార్థుల్లో పెంపొందించడమే మా లక్ష్యం. పిల్లలు పాఠశాలలో విద్యా బోధనతో పాటు మన సంస్కృతిని అభివృద్ధి చేసుకోవాలని కోరుకుంటున్నాం అని తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని వేడుకను విజయవంతంగా నిర్వహించారు.

# రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర యువజన విధానాన్ని ప్రకటించాలి

### బీసీ సంక్షేమ సంఘం హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు ధూళిపాళ శ్రీనివాస్ డిమాండ్



హుజూర్ నగర్ జులై 19 (వాయిస్ టుడే ప్రతినిధి) : రాష్ట్ర ప్రభుత్వం యువజన పట్ల తన సమగ్ర యువజన విధానాన్ని ప్రకటించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు ధూళిపాళ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం నాడు ఆయన హుజూర్ నగర్ పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం 25 వ వార్డు యూత్ అధ్యక్షులుగా పిల్లి శివను, 28 వ వార్డు అధ్యక్షులుగా మేకల సైదయ్యను, హుజూర్ నగర్ పట్టణ బీసీ సంక్షేమ సంఘం మహిళా ప్రధాన కార్యదర్శిగా రావినూతల ఇందిరమ్మను, పట్టణ మహిళా విభాగం 8వ వార్డు అధ్యక్షురాలుగా శిరం శెట్టి కళావతిని నియమిస్తూ పట్టణంలోని బీసీ భవన్ లో నియామక పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనాభాలో సగభాగానికి పైగా ఉన్న యువతీ యువకుల భవిష్యత్తు కొరకు ప్రభుత్వాలు ఏ విధానాన్ని ప్రవేశపడుతున్నాయో అర్థం కావడం లేదని ఇటీవల కాలంలో రాజీవ్ యువ వికాసం పేరుతో దరఖాస్తులు సేకరించి మళ్లీ పెండింగ్లో పెట్టి వాటి ఊసే ఎత్తకుండా ఉన్నారని గత ప్రభుత్వం కూడా బీసీ యువతకు స్వయ ఉపాధి ఏర్పాటు చేస్తామని ఇంటర్వ్యూలు నిర్వహించి సుమారు ఐదు లక్షల 50 వేల మంది లబ్ధిదారులను ఎంపిక చేసి ఒక్క రూపాయి కూడా విడుదల చేయకుండా కాలం వెళ్లబుచ్చుకున్నారని యువతి యువకుల పట్ల ప్రభుత్వాలు చేయాల్సిన పని ఇదేనా అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వాలు మారిన జెండాలు మారిన యువతకు ఒదిగింది ఏమీ లేదని, అనేక ఒడిదడుగులకు కుటుంబ పరమైన ఆర్థిక ఇబ్బందులు తట్టుకొని చదువు పూర్తి చేసుకున్న యువత నిరుద్యోగులుగా తిరుగుతున్నారని, వారిని దేశ నిర్మాణంలో భాగస్వాగ్యులు చేస్తే భారతదేశం ప్రపంచ దేశాలలో అగ్రహావిగా నిలుస్తుందని ఆ వైపు పాలకులు ఆలోచన చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఐక్యంగా ఆలోచన చేసి యువజన శక్తిని దేశానికి ఉపయోగపడేలా ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వారికి సరైన దిశా నిర్దేశం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు గూడెపు దీప, మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గడ్డం అంజి యాదవ్, పట్టణ ఉపాధ్యక్షులు చేపూరి నరసింహ చారి, పట్టణ గౌరవ అధ్యక్షులు కోలపాటి వెంకటేశ్వర్లు, బీసీ సంక్షేమ సంఘం గోపాలపురం లక్కవరం అధ్యక్షులు కాలువ వెంకటేశ్వర్లు, ఓరుగంటి మధు, హుజూర్నగర్ పట్టణ వార్డు అధ్యక్షులు కర్నే కృష్ణ, శెట్టి శ్రీనివాస్, గంజి శివ , ఎస్ కె హనీఫ్, కొత్తూరి బ్రహ్మాచారి,బండి నాగేశ్వరరావు, వేముల అఖిల్, నిమ్మనగోటి శివకుమార్ , సంగిశెట్టి వెంకటేశ్వర్లు, వార్డు మహిళా అధ్యక్షులు ముత్యం నాగమణి, కంచర్లకుంట్ల లలిత, వెలిశెట్టి కుమారి, సురభి వాణి, ముత్యం నాగరాజు, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు స్వీకరించారు

కుత్బుల్లాపూర్ జులై 19(వాయిస్ టుడే) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి తన నివాసం వద్ద నియోజకవర్గం ప్రజలలు,నాయకుల నుండి వచ్చిన పలు ఆహ్వానాలు, వినతి పత్రాలు స్వీకరించారు.. అనంతరం ఈనెల 26వ రోజున కొంపల్లి పట్టణంలో జడే స్పెషలిటి హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. 131 కుత్బుల్లాపూర్ డివిజన్, గణేష్ నగర్ టెంపుల్ నూతన కార్యవర్గాన్ని శాలువాతో సత్కారించి అభినందించారు. నియోజకవర్గంలో రేపు నిర్వహించబోయే బోనాల పండుగకు ముఖ్యతిథిగా హాజరువ్వాలని పలు ఆహ్వానాలు అందజేశారు. బతుకమ్మ బండ అభివృద్ధికి మరింత సహకరించాలని ఆయ బస్తివాసులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ ఆహ్వానాలు, వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..





## గూడూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తకాలు పంపిణీ..

హైదరాబాద్.. 19 జులై (వాయిస్ టుడే) : మండల్ పరిషత్ ప్రైమరీ స్కూల్,బబ్బుగూడ నందు స్నేహిత ట్రస్ట్ చైర్ పర్సన్ చింతపల్లి శోభ రెడ్డి , గుడూరి ఫౌండేషన్ సెక్రటరీ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యం లో చిన్న పిల్లలకు స్లేట్స్, పెన్సిల్స్, అండ్ టెక్ట్ బుక్స్, వితరణ చేయటం జరిగింది ,గుడూరి చన్నా రెడ్డి. మాట్లాడుతూ ఇలా బీద పిల్లలకు చదువు కోటానికి మన వంతు సహా యం చేస్తే వీళ్లే ఫీచర్ లో ఉన్నత స్థాయి లో ఉన్నత హెూదా లో రాణించ గలరు అని వేత్యం చేశారు,కార్పొరేటర్ కోడిచర్ల మహేందర్ మరియు ప్రిన్సిపాల్ అభ్యర్థన మేరకు ఈ కార్యక్రమమ్ చెయ్యటం జరిగింది,రాజశేఖర్ హెచ్ఎం,వకులదేవి. జిహెచ్ఎం రాము, విశ్వంతమ్మ,నవ్య, వెంకటేశం, సుమతి, స్టాఫ్ ఇందులో పాలుగొన్నారు



## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబును కలిసిన మేడ్చల్ జిల్లా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు

కుత్బుల్లాపూర్ జులై 19(వాయిస్ టుడే) : కుత్బుల్లాపూర్ మియాపూర్ నుండి గండిమైసమ్మ వరకు ఆరు లైన్ల రోడ్డు విస్తరణ, బాచుపల్లి ఫ్లై ఓవర్ మల్లంపేట్ ఎగ్జిట్ ఓఆర్ఆర్ నుండి బాచుపల్లి వరకు రోడ్డు విస్తరణ మరియు కొంపల్లి నుండి బహదురుపల్లి, గండిమైసమ్మ నుండి బాచుపల్లి వెళ్లే రహదారిలో 1.5 కి మీ రోడ్డు ఫారెస్ట్ ని అనుకోని ఉండడం వలన ఫారెస్ట్ సంబందించిన అనుమతుల గురించి నిన్న మంత్రి ఛాంబర్ లో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో సమావేశంలో మినిస్టర్ సదురు ఫారెస్ట్ అధికారులతో మాట్లాడి ప్రణాళిక రూపొందించి జులై నెల ఆఖరి లోపు పనులు పూర్తిచేసుకోని సెప్టెంబర్ లో ప్రారంభించాలని సూచించారు అదే విదంగా జీడిమెట్ల నుండి షాపూర్ వెళ్లే పైప్ లైన్ రహదారి లో షీల్డ్ బ్రిడ్జి పనులు త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్, జిహెచ్ఎంసి & హెచ్ఎండిఏ, కమిషనర్లతో, రెవిన్యూ డివిజినల్ & జోనల్ కమీషనర్ ఆఫీసర్లతో , తహసీల్దార్ కు తెలిపారు..ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, మల్కాజ్గిరి నియోజకవర్గ ఇంచార్జ్ మైనంపల్లి హనుమంత్ రావు, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సరెడ్డి భూపతి రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ పరమేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్, మేడ్చల్ – మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి మరియు సీనియర్ నాయకులు పాల్గొన్నారు .



### నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రత్యేక చొరువతో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్లో అభివృద్ధి పనులకు 75 కోట్ల నిధులు మంజూరు

కుత్బుల్లాపూర్ జులై 19(వాయిస్ టుడే) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి పనుల కొరకు 75 కోట్ల నిధులు మంజూరు అయిన సందర్భంగా విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి మరియు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... పత్రిక సమావేశం ద్వారా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజల తరుపునలి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , ఇంచార్జ్ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు , కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి లి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్లోని డివిజన్లలో మరియు వార్డులలో దశలవారీగా అభివృద్ధి పనులు చెప్పాడుతామని హామీ ఇచ్చారు.. ప్రజల ఆరోగ్యం కోసం పలు పార్కుల లలో పెన్ జిమ్ల ఏర్పాటుతో పాటు వాకింగ్ ట్రాక్లు . అలాగే, అన్ని డివిజన్లలో మురుగు కాలువలు, సీసీ రోడ్లు, పలు పార్కులు ప్రజలకు అందుబాటులోకి , మరికొన్ని పార్కుల సుందరీకరణ పనులు మంజూరయ్యాయని తెలిపారు . ఈ కార్యక్రమంలో శ్రీశైలం యాదవ్, రాంచందర్ నాయక్,కృష్ణమరాజు, లింగాల గంగాధర్, సురేంద్ర కుమార్ యాదవ్, వర్మ రాజు, ప్రేమ్ కుమార్, సుబ్బు, యుగంధర్ రెడ్డి, పవన్, వీరబాబు, రఘు, పి వేమారెడ్డి పాల్గొన్నారు .




# నాయకులుగా ఎదగాలంటే క్రమశిక్షణ అవసరం

### ఎస్సై నరేష్ ....శ్రీ చైతన్య స్కూల్లో ఘనంగా పట్టాభిషేక వేడుకలు

హైదరాబాద్: జూలై 19బీ (వాయిస్ టూ డే) : నాయకులుగా ఎదగాలంటే ఓర్పు సహనం పాటు క్రమశిక్షణ అవసరమని కాచిగూడ సబ్ ఇన్స్పెక్టర్ నరేష్ అన్నారు. శనివారం బర్కత్ పుర బ్రాంచ్ శ్రీ చైతన్య స్కూల్ లో పట్టాభిషేక వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాచిగూడ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ నరేష్ హాజరై మాట్లాడుతూ....నేతగా ఎదగాలంటే నైతికత, క్రమశిక్షణ, ప్రజల పట్ల బాధ్యత అనేవి ప్రధానమైనవి అని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సమాజ పట్ల బాధ్యతను కలిగిస్తాయి అని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను ప్రోత్సహించేందుకు స్కూల్ క్యాబినెట్ సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో ఏజీఎమ్ మొహమ్మద్ అలీ,ఆర్ఐ మల్లికార్జున నాయుడు, కో ఆర్డినేటర్ రాజేంద్ర ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ రుబీనా, డీన్ రమేష్ ,పాఠశాల ఇన్చార్జులు, టీచర్లు విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. క్యాబినెట్ సభ్యులుగా ఎంపికైన విద్యార్థులకు బ్యాడ్జ్లు అలంకరించి, ఘనంగా సత్కరించారు. విద్యార్థులు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించేందుకు ప్రతిజ్ఞ తీసుకున్నారు. విద్యార్థులలో నాయకత్వ గుణాలను పెంపొందించడానికి ఒక గొప్ప వేదికగా నిలిచిందని ప్రిన్సిపాల్ రుబీనా మామ్ అభిప్రాయపడ్డారు.

# భగాయత్‌లో అభివృద్ధి పనులకు రూ.28 కోట్ల నిధులు

## సమస్యలను సీఎం, మంత్రి దృష్టికి తీసుకెళ్లిన పరమేశ్వర్‌రెడ్డి

### హెచ్‌ఎండీఏ అధికారులతో మంత్రి శ్రీధర్‌బాబు సమీక్ష



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ భగాయత్‌లోని హెచ్‌ఎండీఏ లే అవుట్‌కు మంచి రోజులు రానున్నాయి. త్వరలోనే లే అవుట్‌లో సమస్యల పరిష్కారానికి అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. హెచ్‌ఎండీఏ లే అవుట్‌లో నెలకొన్న సమస్యలపై ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి,ఉప్పల్ కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి పలుమార్లు సీఎం రేవంత్‌రెడ్డి,జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లారు.ఎట్టకేలకు రూ.28 కోట్ల నిధులు మంజూరు అయ్యేలా చేశారు.త్వరలోనే ఈ నిధులతో కావాల్సిన పనులను చేపట్టనున్నారు. ఇప్పటికే రూ.3 కోట్ల 10 లక్షల నిధులతో.. ఉప్పల్ భగాయత్ హెచ్‌ఎండీఏ లేఅవుట్ లో ఖాళీ స్థలాల పరిరక్షణ కు ఇప్పటికే రూ.3.కోట్ల 10 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఇదే కాకుండా మరో రూ.10 కోట్లతో మల్టీ లెవెల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మించనున్నారు. ఈ రెండు రకాల పనులకు రూ.13.10 కోట్ల నిధులను పరమేశ్వర్ రెడ్డి, రజిత పరమేశ్వర్ రెడ్డి రాబట్టిన విషయం తెలిసిందే. సీఎం ఆదేశాలతో.. సీఎం రేవంత్‌రెడ్డి.. ఉప్పల్ భగాయత్ హెచ్‌ఎండీఏ లే అవుట్ లో అభివృద్ధి, సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించారు. అందులో భాగంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హెచ్‌ఎండీఏ అధికారులతో సచివాలయంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. లే అవుట్‌లో కల్పించాల్సిన సౌకర్యాలు, చేపట్టాల్సిన పనుల గురించి చర్చించారు. లే అవుట్‌లో రూ.28 కోట్లతో రహదారులు, డ్రైన్లు, ఇతర అభివృద్ధి పనులను చేపట్టే విధంగా కావాల్సిన ప్రతిపాదనలు సిద్ధం చేశారు. హెచ్‌ఎండీఏ, జీహెచ్‌ఎంసీ సమన్వయంతో ఈ పనులను చేపట్టాలని మంత్రి సూచించారు.

# నిరంతర అభ్యాసంతోనే కృత్రిమ మేధపై పట్టు

**గీతం 16వ స్నాతకోత్సవంలో**
**నాస్కామ్ పూర్వ అధ్యక్షుడు డాక్టర్ కిరణ్ కార్నిక్**

**2002 మందికి పట్టాల ప్రదానం - 32 మందికి**
**బంగారు పతకాలు -వంద మందికి పీహెచ్ డీలు**

**డాక్టర్ బి.వెంకట్రామన్, అరుణాచలం మురుగనాథం,**
**ఆర్.వెంకటేశ్వరరావులకు గౌరవ డాక్టరేట్లు**




సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : కృత్రిమ మేధస్సు యుగంలో నిరంతర అభ్యాసం అవశ్యమని, తద్వారా యువతకు దానిపై పట్టు సాధించే వీలుకలుగుతుందని నాస్కామ్ పూర్వ అధ్యక్షుడు డాక్టర్ కిరణ్ కార్నిక్ ఉద్బోధించారు. హైదరాబాద్ ప్రాంగణంలో జూలై 19, 2025న (శనివారం) ఘనంగా నిర్వహించిన గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం 16వ స్నాతకోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పట్టభద్రులు సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను స్వీకరించాలని, వేగంగా మారుతున్న వాతావరణానికి అనుగుణంగా మార్పులను అర్థం చేసుకుంటూ, అభివృద్ధి పథంలో సాగే మనస్తత్వాన్ని వృద్ధి చేసుకోవాలని సూచించారు. కృత్రిమ మేధస్సు ఆధారిత ప్రపంచంలో మానవ మేధస్సుకు ప్రత్యామ్నాయం లేదని, ప్రభావవంతమైన నాయకత్వం, బృంద కృషికి భావోద్వేగ మేధస్సు, స్వీయ అవగాహన, సానుభూతి, ప్రేరణ, సంబంధాల నిర్వహణ నేటి యువతలో కీలకమని ఆయన స్పష్టీకరించారు. గీతం అధ్యక్షుడు, విశాఖపట్నం పార్లమెంటు సభ్యుడు ఎం.శ్రీభరత్ మాట్లాడుతూ, స్నాతకోత్తర పట్టాలను స్వీకరిస్తున్న వారంతా ఉన్నత లక్ష్యాలతో తమ కలలను నిజం చేసుకోవాలని, అదే సమయంలో సమాజానికి తిరిగి ఇచ్చే అంశాన్ని కూడా దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. అధునాతన ధోరణులను అర్థం చేసుకోవడం, వ్యక్తిగత, వృత్తిపరమైన వృద్ధికి కట్టుబడి ఉండటం యొక్క ప్రాముఖ్యతను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎర్రోల్ డిసౌజా మాట్లాడుతూ, సంక్లిష్టమైన ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవడానికి విద్యార్థులను సన్నద్ధం చేయడానికి తమ దృష్టి అనువాద పరిశోధన, అంతర్ విభాగ (ఇంటర్ డిసిప్లినరీ) అభ్యాసంపై ఉందని తెలిపారు. హైదరాబాదు ప్రాంగణంలోని ఇంజనీరింగ్, మేనేజ్ మెంట్, సైన్స్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్, హ్యూమానిటీస్ విభాగాల నుంచి దాదాపు 2,002 మంది విద్యార్థులకు డిగ్రీలను ప్రదానం చేయగా, వీరిలో 1,638 మంది యూజీ, 264 మంది పీజీ విద్యార్థులు ఉన్నారు. పరిశోధన, ఆవిష్కరణలకు విశ్వవిద్యాలయం ఇస్తున్న ప్రాధాన్యాన్ని ప్రతిబింబించేలా పెద్ద సంఖ్యలో 100 మంది పరిశోధక విద్యార్థులకు డాక్టరేట్లను ప్రదానం చేయడం విశేషం. ఈ స్నాతకోత్సవంలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన 32 మంది విద్యార్థులకు బంగారు పతకాలను అందజేశారు. సమాజ పురోగతికి, నైతికతపై రాజీపడకుండా దేశ పురోగతికి కట్టుబడి ఉంటామని పట్టభద్రులు ప్రతిజ్ఞ చేశారు. శాస్త్ర, సాంకేతికత, ఆవిష్కరణ, సామాజిక సంస్కరణలు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి చేసిన అత్యుత్తమ కృషికి గుర్తింపుగా ముగ్గురు విశిష్ట వ్యక్తులకు గీతం గౌరవ డాక్టరేట్లను ప్రదానం చేసింది. కల్పకంలోని ఇందిరా గాంధీ అణు పరిశోధనా కేంద్రం (ఐజీసీఏఆర్) పూర్వ డైరెక్టర్ డాక్టర్ బి.వెంకట్రామన్, భారతదేశ రక్షణ, అంతరిక్ష సామర్థ్యాలను అభివృద్ధి చేయడంలో అణు ఇంజనీరింగ్, విధ్వంసక రహిత మూల్యాంకనంలో తన మార్గదర్శక కృషికి గాను డాక్టర్ ఆఫ్ సైన్స్ (డీ.ఎస్సీ)ని అందుకున్నారు. ప్రఖ్యాత సామాజిక వ్యవస్థాపకుడు, తక్కువ ఖర్చుతో కూడిన శానిటరీ ప్యాడ్ తయారీ యంత్రాన్ని కనుగొన్న ప్యాడ్ మాన్ ఆఫ్ ఇండియాగా పేరొందిన అరుణాచలం మురుగనాథంకు డాక్టర్ ఆఫ్ లెటర్స్ (డి.లిట్) అవార్డును ప్రదానం చేశారు. భారతదేశ మౌలిక సదుపాయాల రంగంలో మార్గదర్శక శక్తిగా నిలిచి, గ్రామీణ విద్యాభివృద్ధికి విశేష కృషి చేస్తూ ఆర్.వీ.ఆర్.గా పేరొందిన ఆర్.వెంకటేశ్వరరావును డాక్టర్ ఆఫ్ లెటర్స్ (డి.లిట్) అవార్డును ఇచ్చి సత్కరించారు. గీతం కార్యదర్శి ఎం.భరద్వాజ, గీతం అదనపు ఉప కులపతులు ప్రొఫెసర్ వై.గౌతంరావు, ప్రొఫెసర్ డి.ఎస్.రావు, రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్, పాలక మండలి సభ్యులు, కేఎస్ పీపీ డీన్ సయ్యద్ అక్బరుద్దీన్ తదితరులు పట్టభద్రులవుతున్న విద్యార్థులను అభినందించారు. అధిక శాతం మంది విద్యార్థులు అటు ప్రాంగణ నియామకాలలో రాణించి అత్యున్నత వేతనాలు అందుకోవడమే గాక, గీతం నుంచి బంగారు పతకాలు, స్నాతకోత్తర పట్టాలను స్వీకరించడంతో, వారి తల్లిదండ్రులు హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు.

# విద్యావ్యవస్థ అభివృద్ధే సమాజాభివృద్ధికి చిహ్నం

## కె. కేశవరావు




సికింద్రాబాద్, జులై 19 (వాయిస్ టుడే ప్రతినిధి): విద్యా వ్యవస్థ అభివృద్ధే సమాజాభివృద్ధికి చిహ్నమని, ఉన్నత విద్యా రంగంలో వస్తున్న అనూహ్య మార్పులకు అనుగుణంగా విద్యాసంస్థలు తమ పనివిధానాన్ని మార్చుకోవాలని ముఖ్యమంత్రి సలహాదారు కె. కేశవరావు అభిప్రాయపడ్డారు. న్యాక్ గుర్తింపు ప్రక్రియ, విశ్వవిద్యాలయాల సన్నద్ధత, బడ్జెట్ ప్రతిపాదనల పై చర్చించేందుకు ఓయూ దూరవిద్యాకేంద్రం లో విశ్వవిద్యాలయాల ఉపకులపతుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి సలహాదారు కే కేశవరావు హాజరై మాట్లాడారు. ఉన్నత విద్యారంగంలోని నాయకత్వ దృక్కోణం మారాలన్నారు. మానవ వనరులను వినియోగించుకునేలా ఉపకులపతుల పనితీరు ఉండాలని సూచించారు. బ్యూరోక్రసీ, అకాడమీ మధ్య అంతరాలు తగ్గి, ఐక్యంగా రాష్ట్రాన్ని విద్యారంగంలో అగ్రగామిగా నిలబెట్టాలని పిలుపునిచ్చారు. డిజిటల్ విద్యా రంగాన్ని వినియోగించుకుని విద్యా బోధనలను ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తీసుకువచ్చేలా పనితీరు ఉండాలన్నారు. విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా మాట్లాడుతూ విద్యారంగంలో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలపాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్ష మేరకు ఐక్యంగా పనిచేద్దామని ఉప కులపతులకు పిలుపునిచ్చారు. ట్రిలియన్ ఎకానమీ దిశగా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పరచటంలో విద్యారంగం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. పెడగాగి, డిజిటల్ విద్య సాంకేతికతను పెంచుకోవటం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని అభిప్రాయపడ్డారు. విద్యారంగంలో రాష్ట్ర విద్యార్థులు దేశంలోనే ఉత్తమంగా రాణించాలని ఆకాంక్షించారు. అందుకోసం అవసరమైన వనరులను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని హామీ ఇచ్చారు. ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయాలు పునర్వైభవాన్ని సంతరించుకునేలా పనిచేద్దామన్నారు. విద్యారంగంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం తనకంటూ ప్రత్యేక గుర్తింపును దక్కించుకుంటోందని ఓయూ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం అభిప్రాయపడ్డారు. న్యాక్ గుర్తింపు ప్రక్రియకు ఓయూ అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందని, అందుకు అవసరమైన అన్ని చర్యలను ఐక్యూఏసీ పూర్తి చేసిందని వివరించారు. న్యాక్ తదుపరి సైకిల్ కోసం పనిచేస్తున్నామన్నారు. అంతర్జాతీయ ర్యాంకింగ్ లోనూ రానున్న రోజుల్లో ఉస్మానియా అత్యుత్తమ బ్యాండ్ సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బడ్జెట్ ప్రతిపాదనలపై రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉండటం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఉపకులపతుల సమావేశంలో ఉన్నత విద్యారంగంపై చేపట్టిన సమీక్ష రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నత విద్యాభివృద్ధి పట్ల ఉన్న చిత్తశుద్ధికి సూచిస్తోందన్నారు. మౌళిక వసతుల కల్పన, లాబోరేటరీలు సహా ఇతర అవసరాల కోసం స్పష్టమైన ప్రణాళికతో ఉపకులపతుల ప్రతిపాదనలు ఇవ్వాలని, కమిషనర్, కాలేజియేట్ ఆఫ్ ఎడ్యుకేషన్ శ్రీదేవసేన ఉపకులపతులకు సూచించారు. నిధుల కేటాయింపు విషయంలో ప్రభుత్వం ఉదారంగా ఉందన్న ఆమె, డీపీఆర్ తో ప్రతిపాదనలు ఇవ్వాలన్నారు. ఒకటికి రెండుసార్లు ఉన్నతాధికారులతో సమన్వయం చేసుకోవటం ద్వారా సత్వరమే సమస్యలు పరిష్కారమవుతాయని గుర్తు చేశారు. ఓయూ తో తమ కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని దేవసేన వివరించారు. ఓయూలో ప్రొఫెసర్ గా పనిచేసిన తన తండ్రి పేరుతో గోల్డ్ మెడల్ ప్రవేశపెట్టిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో రాష్ట్ర విద్యారంగ నాయకత్వం పనిచేయాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి సూచించారు. ఇందుకోసం పరిశ్రమలతో పాటు ఇతర విద్యాసంస్థలతో కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. విశ్వవిద్యాలయాల ఉపకులపతులు ఇచ్చిన ఇన్ పుట్స్ ఆధారంగా భవిష్యత్తులో విద్యారంగ అభివృద్ధికి మరిన్ని చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.



## హెల్మెట్స్ ని పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ,బీర్ల శంకర్

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో హెల్మెట్స్ ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పంపిణీ చేశారు. సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు బీర్ల శంకర్ సొంత నిధుల తో పట్టణంలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్స్ పంపిణీ చేసారు. హెల్మెట్స్ ని ధరించి ప్రశాంతమైన ప్రయాణం చేయాలని, హెల్మెట్స్ ని ధరించి ప్రశాంతమైన ప్రయాణం చేయాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కోరారు..



## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట : ఈరోజు ప్రభుత్వ జూనియర్ కళాశాల యాదగిరి గుట్టలో యాంటీ డ్రగ్స్ ప్రోగ్రామ్ మీద విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కళాశాల స్టూడెంట్ కౌన్సిలర్ రాజు మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ తీసుకోవడం వల్ల కలిగేటువంటి పరిణామాల గురించి వివరించడం జరిగింది. విద్యార్థులు డ్రగ్స్ వాడడం వలన మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందని దాంతోపాటు ఏకాగ్రత , జ్ఞాపకశక్తి కోల్పోవడం చదువులో వెనుకబడిపోవడం ఒంటరి జీవితాన్ని గడపడం ఇలాంటి ఎన్నో పరిణామాలు డ్రగ్స్ తీసుకోవడం వల్ల ఏర్పడతాయి. కావున విద్యార్థులు డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేద్దాం SAY NO TO DRUGS అనే నినాదం పాటిస్తూ విద్యార్థులు ఎవరైనా డ్రగ్స్ తీసుకుంటుండగా మీరు చూసినట్లయితే 1908 టోల్ ఫ్రీ నెంబర్ కి లేదా 8712671111 కాల్ చేయమని సూచించారు. సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ మంజుల మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా క్రమశిక్షణతో ఉండాలని మంచి ప్రణాళికతో చదువుకొని తల్లిదండ్రులకు మరియు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో కళాశాల అధ్యాపక బృందం మరియు ఇతర నాన్ టీచింగ్ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.



## డెంటల్ క్లినిక్ ను ప్రారంభించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్ర నగర్ 19 జులై (వాయిస్ టుడే) : నార్సింగి.. గండిపేట్ మున్సిపాలిటీ ఏరియా లోను అర్ణవ్ డెంటల్ క్లినిక్ ను ప్రారంభించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.. ఈ కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి.. నార్సింగి అగ్రికల్చర్ మార్కెట్ డైరెక్టర్ లక్ష్మి శ్రీ.. డాక్టర్ హరిత డాక్టర్ అనూష డాక్టర్ రామన్. డాక్టర్ శిల్ప ఇతరులు పాల్గొన్నారు..



## బి ఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన యూసుఫ్ గూడ మాజీ కార్పొరేటర్ సంజయ్ "గౌడ్"

హైదరాబాద్ 19 జులై( వాయిస్ టుడే) : యుసుఫ్ గూడా కు చెందిన మాజీ టిఆర్ఎస్ కార్పొరేటర్ ను కాంగ్రెస్ కండువా కప్పిన మహేష్ కుమార్ "గౌడ్" మరియు ఎమ్మెల్సీ అనిల్ కుమార్ యాదవ్.పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ఎంపీ అనిల్ కుమార్ "యాదవ్" సంజీవ్ గౌడ్ తో పాటు మురళి గౌడ్ మరియు ఇతరులు పార్టీలో చేరడం జరిగింది...